

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం,18 డిశంబర్ 2025 | 8 పేజీలు


## అమరావతిలో కలెక్టర్ల కాన్ఫరెన్స్

**- హాజరైన కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి**



**అమరావతి/కాకినాడ మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రాజధాని అమరావతిలోని సచివాలయంలో బుధవారం నుంచి రెండు రోజుల పాటు నిర్వహించనున్న 5వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌కుకాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి హాజరయ్యారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సమావేశంలో ముఖ్యమంత్రి, మంత్రులు మరియు ఉన్నతాధికారులు పాల్గొని వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించనున్నారు.

**సమావేశం ప్రధాన అంశాలు:**

- **ప్రభుత్వ ప్రాధాన్యతలు:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై చర్చ.
- **జిల్లా అభివృద్ధి:** కాకినాడ జిల్లాలో కొనసాగుతున్న కీలక ప్రాజెక్టులు, పాలనాపరమైన అంశాలను కలెక్టర్ షణ్మోహన్ సగిలిఈ సమావేశంలో వివరించనున్నారు.
- **భవిష్యత్ ప్రణాళిక:** రాబోయే నెలల్లో జిల్లాల్లో చేపట్టాల్సిన పనులు, శాంతిభద్రతలు మరియు ప్రజల సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నారు. రెండు రోజులపాటు జరిగే ఈ సదస్సులో భాగంగా, మొదటి రోజు వివిధ శాఖల పనితీరుపై సుదీర్ఘ చర్చలు జరగనున్నాయి. జిల్లా కలెక్టరుతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల కార్యదర్శులు ఈ సమావేశంలో పాల్గొని తమ జిల్లాల నివేదికలను సమర్పించనున్నారు.

## కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**- రెండు రోజుల పాటు జరగనున్న కలెక్టర్ల కాన్ఫరెన్స్**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** సచివాలయం 5వ బ్లాక్‌లో బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన 5వ జిల్లా కలెక్టర్ల సదస్సు తొలి రోజు సమావేశంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పాల్గొన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయం, పరిశ్రమలు, సేవల రంగాల్లో సాధించిన ప్రగతిపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. జీఎస్డీపీ వృద్ధి లక్ష్యాల సాధనకు జిల్లా స్థాయిలో పక్కా ప్రణాళికలు రూపొందించాలని, డిమాండ్ డ్రివెన్ వ్యవసాయం, మార్కెటింగ్ ఇంటెలిజెన్స్,అగ్రిటెక్,ఫుడ్ ప్రాసెసింగ్ లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం ఆదేశించారు. నీటి భద్రత, ఉద్యోగాల కల్పన, పర్యాటకం, ఉద్యాన రంగంలో పెట్టుబడులఆకర్షణ,ప్రజాసేవల వేగవంత మైన అమలు ద్వారా ప్రజల్లో విశ్వాసం మరింత పెంచాలని సూచించారు. కలెక్టర్లు ప్రభుత్వానికి అంబాసిడర్లుగా పనిచేసి, పాలనలో స్పీడ్ మరియు



నాణ్యతను పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించడం జరిగిందన్నారు. ఈసమావేశంలో సీఎస్ విజయా నంద్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, మంత్రులు, జిల్లా కలెక్టర్లు, కార్యదర్శులు, హెచ్ఓడీలు పాల్గొన్నారు.



## కడియం మండలంలో రూ.8.50 కోట్లతో పంచాయతీ రహదారుల అభివృద్ధి పనులు

- కడియపులంకలో నూతన పీహెచ్‌సీ భవనం
- ఏడాది లోపే ప్రజలకు అందుబాటులోకి
- ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** కడియం మండలంలో రూ. 8.50 కోట్ల వ్యయంతో పంచాయతీ రహదారుల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు రాజమండ్రి రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు గౌరవ గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. బుధవారం కడియపులంక గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కడియం మండలంలో రూ. 8.50 కోట్లు, వేమగిరిలో రూ. 80 లక్షలతో డ్రైనేజ్ పనులు, దామిరెడ్డి పల్లెలో రూ. 1.50 కోట్లతో రహదారి పనులు, కడియం -వేమగిరి రహదారి అభివృద్ధికి రూ. 1.90 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. అలాగే కడియం మండల పరిధిలో మొత్తం రూ. 10 కోట్ల విలువైన ఆర్అండ్‌బి పనులు మంజూరు అయ్యాయని, త్వరలోఆయాపనులు ప్రారంభమవుతా యని తెలిపారు. గతంలో మంజూరైన కొన్ని పనులు శంకుస్థాపన దశలోనే నిలిచిపోయాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని పునఃప్రారంభించి

- తరువాయి 2లో..

## మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

- రూ.1.17కోట్లతో తలపెట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం సాగుతుందని ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలో కూటమి అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆయనబుధవారంఆత్రేయపురం మండలం లోని పలు గ్రామాల్లో రూ. 1.17 కోట్లతో తలపెట్టిన అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా మెర్లపాలెంలో జలజీవన్ మిషన్ నిధులు రూ. 23.60లక్షలతో తలపెట్టిన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి ఆత్రేయపురంలో ఏపీఎస్ఎస్

- తరువాయి 2లో..

## ఈ నెల 21న రామచంద్రపురంలో విద్యార్థుల కోసం "గ్రీవెన్స్ సెల్"

**- మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడి**



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** రామచంద్రపురం నియోజకవర్గంలో వివిధ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థుల సమస్యలు, విద్యను పూర్తిచేసుకుని ఉద్యోగాలకోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు దిశా నిర్దేశం,సమస్యల పరిష్కారానికి రాష్ట్రకార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శ్రీకారం చుట్టారు. ఈనెల 21న ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు రామచంద్రపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వేదికగా 'విద్యార్థుల మెగా గ్రీవెన్స్'కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, డిప్లొమా, పీజీ, ఇంజనీరింగ్, మెడిసిన్ విద్యను పూర్తి చేసుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులకు ఈ స్టూడెంట్స్ మెగా గ్రీవెన్స్ ఒక దారి చూపనుంది. విద్యారంగంలో కీలకమైన పెను మార్పులు,సంస్కరణలు తీసుకొచ్చి,రాష్ట్ర విద్యారంగంలో పెను మార్పులు తీసుకొచ్చి, రూపురేఖలు మార్చే దిశగా రాష్ట్రఐటీ, మానవ వనరులశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారు. అదే స్ఫూర్తితో రామచంద్రపురం నియోజక వర్గాన్ని ఆదర్శ విద్యానిలయంగా మార్చి,ఉద్యోగాలవిప్లవంతెచ్చే లక్ష్యంతోఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రిసుభాష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్,డిగ్రీ,పీజీ, ఇంజనీరింగ్, మెడిసిన్, డిప్లొమా, ఐటిఐ చదువులు చదువుతున్న విద్యార్థులు తమ విద్యను పూర్తిచేసుకొనిఉద్యోగ అవకాశాలకోసం నిరీక్షిస్తున్న నిరుద్యోగులు మీరునిత్యం ఎదుర్కొంటున్న సమస్యలకు ఈమెగా గ్రీవెన్స్ నందు పరిష్కారం లభించే విధంగా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని మంత్రి కోరారు.

# ధనుర్మాసం ప్రారంభంతో పల్లెలలో హరిదాసుల సందడి



**- హరిదాసు అంటే పరమాత్మతో సమానం వారిని గౌరవించండి**
**- హరిదాసుల వృత్తిని కాపాడి భావితరాల వారు హరిదాసుని చూడనివ్వండి**
**- పెరవలి మండలం వశిష్ట వినియోగదారుల సంఘం కన్వీనర్ సలాది ఉదయభాస్కరరావు**

**పెరవలి, మేజర్ న్యూస్ :** పవిత్రమైన "ధనుర్మాసం" ప్రారంభం అయ్యింది. డిసెంబర్ 16వ తేదీ మంగళవారం ధనుర్మాసం ప్రారంభం కావడంతో ఒక నెలరోజుల పాటు గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతి పండుగ వాతావరణం వచ్చేస్తుంది. ధనుర్మాసం ప్రారంభమైందంటే... పల్లెలలో హరిదాసుల సందడి మొదలైనట్టే....ఉమ్మడి గోదావరి జిల్లాల లో సంక్రాంతి పండుగ వాతావరణం మొదలైంది. తలమీద అక్షయపాత్ర చేతిలో చిడతలతో "హరిలోరంగ హరి" అంటూ హరిదాసులు పల్లె బాట పట్టారు. శివకేశవుల కీర్తనలు అలపిస్తూ ఇంటింటికి తిరుగుతుంటే వీధులన్నీ ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లుతున్నాయి. కొందరు కాలినడకన మరికొందరు వాహనాలపై తిరుగుతూ సాంప్రదాయాన్ని చాటుతున్నారు. పల్లెల్లో సంక్రాంతి వచ్చిందంటే చాలు.. కోడిపందాల రాయుళ్లు కోడిపుంజులను యుద్ధానికి సిద్ధం చేసినట్టే.... గ్రామీణ ప్రాంతాల్లోని యువతులు రంగురంగుల ముగ్గుల రంగవల్లులు పెట్టే సమయం వచ్చేసినట్టే... మన తెలుగువారి ప్రాచీన సాంప్రదాయ పిండి వంటలైన అరిసెలు, సున్నుండలు, పోకుండలు, జిలేబీలు, జంతికలు వండటానికి అమ్మమ్మలు, నానమ్మలు సిద్ధమైనట్టే... . తినడానికి మనవళ్లు, మనవరాలు,బంధుమిత్రులు సిద్దమైనట్లే... ధనుర్మాసం ప్రారంభం అంటే రంగనాథుని కోసం ఆండాళ్ తల్లి ఉపవాస దీక్ష ప్రారంభించిన రోజు. అటువంటి ఈ ధనుర్మాసం నెల రోజులు గ్రామాలలో ఆలయాల వద్ద తెల్లవారుజామున భాజా భజంత్రీలు, కోలాటాలు, చలి మంటలు, భోగి మంటల సందడి మొదలవుతుంది. ఈ నెల రోజులు గ్రామీణ ప్రాంతాల్లో పల్లెల్లో హరిదాసు సంకీర్తనలు కనిపిస్తాయి.. వినిపిస్తాయి. శ్రీమహావిష్ణువుకు ప్రతినిధులు హరిదాసులు అంటారు పెద్దలు. హరిదాసుల అక్షయపాత్రలో బియ్యం పోస్తే మనం తెలిసి తెలియక చేసిన ఎన్నో పాపాలు తొలగిపోతాయి అనే నానుడి ఉంది. హరిదాసు అనగా పరమాత్మతో సమానం. మనుషులు ఇచ్చే ధనధాన్యాలు అందుకుని వారికి ఆయురారోగ్యాలు భోగభాగ్యాలు కలగాలని దీవించే వారే హరిదాసులు. పండుగ నెల ధనుర్మాసంలో నెలరోజులపాటు హరినామాన్ని గానం చేసినందుకు చివరి రోజున స్వయంపాకానికి అందరూ ఇచ్చే ధన, ధాన్య, వస్తు, దానాలను హరిదాసులు స్వీకరిస్తారు. సూర్య భగవానుడు ప్రసాదించిన అక్షయపాత్ర వారి శిరస్సుపై ధరించి పంచలోహ పాత్రగా భావిస్తారు. ధనుర్మాసం నెల రోజులు సూర్యోదయానికి ముందే శ్రీకృష్ణ గోదాదేవిని స్మరించి తిరుప్పావై పట్టించి, అక్షయపాత్రను ధరించి హరిదాసులు గ్రామ సంచారం ప్రారంభిస్తారు. గ్రామాలలో, పల్లెలలో ఇంటింటికి తిరిగి హరిదాసు తమ స్వగృహానికి తిరిగి వెళ్లే వరకు హరినామ సంకీర్తన తప్ప మరి ఏమి మాట్లాడరు అక్షయపాత్రను దించరు ఇంటికి వెళ్లాక ఇల్లాలు హరిదాసు పాదాలు కడిగి అక్షయపాత్రను దించుతుంది. శ్రీకృష్ణునికి మరో రూపం హరిదాసు అని అంటారు. గొబ్బెమ్మలు ఇంటి ముందు చక్కగా అలంకరించి హరినామ స్మరణ చేసే వారిని అనుగ్రహించడానికి హరిదాసు రూపంలో వైకుంఠపురం నుండి శ్రీమహావిష్ణువు వస్తారు అన్నది పెద్దల నమ్మకం. హరిదాసు పేద ధనిక తారతమ్య బేధం లేకుండా అందరి ఇంటికి వెళ్తారు ఎవరి ఇంటి ముందు ఆగరు. "శ్రీమద్రామారమణ గోవిందో హరి" అంటూ ఇంటిముందు ముగ్గు చుట్టూ ఒకసారి తిరుగుతారు. హరిదాసు ఉత్తి చేతులతో వెళ్లిపోతే ఆ ఇంటికి అరిష్టమంటారు పెద్దలు. అందుకే గ్రామాల్లో హరిదాసు వస్తున్నాడు అంటే యజమానులు, పిల్లలు గుమ్మాలలో ధాన్యంతో, బియ్యంతో, పళ్ళతో సిద్ధంగా ఉంటారు. అక్షయపాత్రలో బియ్యం పోయడాన్ని శ్రీమహావిష్ణువుకు కానుకగా బహుకరించినట్లు భక్తులు భావిస్తారు. హరిదాసు తల మీద గుండ్రటి రాగి పాత్రను భూమికి సంకేతంగా శ్రీమహావిష్ణువు పెట్టాడు అనే కథ కూడా ప్రచారంలో ఉంది. డిసెంబర్ 17వ తేదీ బుధవారం పెరవలి మండలం వశిష్ట వినియోగదారుల సంఘం అధ్యక్షుడు సలాది ఉదయభాస్కరరావు తన కుటుంబ సభ్యులతో కలిసి ముక్కామల గ్రామంలోని తన ఇంటి వద్ద హరిదాసు అక్షయ పాత్రలో బియ్యం పోస్తూ కనిపించారు. ఈ సందర్భంగా ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ హరిదాసు వస్తే ఎన్ని పనులు ఉన్నా ఇంటి ముందుకు వచ్చి అక్షయపాత్రలో బియ్యం పోయండి మన పూర్వీకులు నెలకొల్పిన సాంప్రదాయాన్ని బతికించండి అన్నారు. మన భావితరాల వారు ఈ సంస్కృతిని తెలుసుకోవాలంటే హరిదాసు కళను నమ్ముకుని జీవిస్తున్న హరిదాసులను ఆదరించాలని ఆయన అన్నారు. ఈ ధనుర్మాసం నెల పండుగ రోజులలో వేకువజామునే మన ఇంటికి వచ్చే హరిదాసుని గౌరవించి వృత్తిని, కళను నమ్ముకుని జీవిస్తున్న అతికొద్దిమంది హరిదాసు కళాకారులను బ్రతికించండి అన్నారు.

# ఎస్ఎస్సి స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండల వనరుల కేంద్రంలో డిసెంబర్ 17వ తేదీ బుధవారం పదవ తరగతి విద్యార్థుల విద్యాభివృద్ధి లక్ష్యంగా యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన ఎస్ఎస్సి నూతన మోడల్ టెస్ట్ పేపర్స్ బుక్స్ ను మండల విద్యాశాఖ అధికారులు బి. స్వరూప్, సూర్జాన్ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ బి.స్వరూప్ మాట్లాడుతూ ఈ మోడల్ పేపర్స్ పుస్తకం పదవ తరగతి విద్యార్థులకు అధిక మార్కులు సాధించుటకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పెరవల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టీచర్లు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# చదువే మీ జీవితాల్లో వెలుగులు నింపుతుంది

**- రూరల్ సీఐ ప్రశాంత్ కుమార్**

**అల్లవరం, మేజర్ న్యూస్ :** చదువే మీ జీవితాల్లో వెలుగులు నిపుతుందని,చదువుపట్ల అశ్రద్ధ చేయవద్దని విద్యార్థులకు సిఐ ప్రశాంత్ కుమార్ సూచించారు. బుధవారం అల్లవరం గోడి గురుకుల పాఠశాలలో ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలైతే మీ బంగారు భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకుని కలలు కంటున్న మీ తల్లితండ్రుల కలలు కలలుగానే మిగిలి పోతాయని, అంతే కాకుండా మీ భవిషత్తు పాడు అవుతుందని విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సైబర్ క్రైమ్‌పై సిఐ ప్రశాంత్ కుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఎస్సై సంపత్ కుమార్ మాట్లాడుతూ మీ స్కూల్ పరిసర ప్రాంతాల్లో



ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ప్రిన్సిపాల్ ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నక్కా శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కడియం మండలంలో రూ.8.50 కోట్లతో పంచాయతీ రహదారుల అభివృద్ధి పనులు

మొదటిపేజి తరువాయి

వేగంగా పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.కడియపులంక గ్రామంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం మంజూరు చేయడం జరిగిందని, ఈ భవనం ద్వారా చుట్టుపక్కల ఐదు నుంచి ఆరు గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందించనున్నట్లు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. గతంలో పీహెచ్‌సీకి అనుమతి ఇచ్చినా పనులు ప్రారంభం కాలేదని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాత్కాలికంగా ప్రైవేటు భవనంలో సేవలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు నూతన పీహెచ్‌సీ భవనాన్ని ఒక్క సంవత్సరంలోపే పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, మంత్రివర్యుల చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ భవన నిర్మాణానికి అదనంగా మరో రూ.50 లక్షల నిధులు సమకూర్చే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బుధవారం కడియపులంక గ్రామంలో దోసలమ్మ కాలనీ సమీపంలో నూతన ప్రభుత్వ హాస్పిటల్ (పీహెచ్‌సీ) భవన నిర్మాణానికి, అలాగే కడియపుసావరం గ్రామంలో పంచాయితీ నిధులతో నూతనంగా నిర్మించనున్న షాపులకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.అన్నం దేవుల రామ సూర్య సీతామహాలక్ష్మి వారి పేరు మీద స్థలం మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నందేవుల గంగాధరం, పార్వతి, దినేష్ తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి వారిని అభినందించారు. ఈ కార్యక్రమాల్లో మండల అధికారులు , ఎంపీపీ వెలుగుబంటి సత్య ప్రసాద్ మండల తెదేపా అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం సర్పంచ్ మారిశెట్టి పద్మావతి ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గం సత్యనారాయణ ఏఎంసీ వైస్ చైర్మన్ బోడపాటి గోపి సొసైటీ అధ్యక్షులు గట్టి నరసయ్య గట్టి సుబ్బారావు కలిదిండి గోవిందు బొరుసు సుబ్రమణ్యం, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

మొదటిపేజి తరువాయి

నిధులు రూ.53లక్షలతో నిర్మించనున్న మండల విద్యాశాఖ అధికారి భవన నిర్మాణానికి వద్దిపర్రు గ్రామంలో ప్రధానమంత్రి గ్రామీణ యోజన నిధులు రూ.20 లక్షలతో తలపెట్టిన సీసీ డ్రైన్ నిర్మాణానికి బొబ్బర్లంకలో రూ.20.50 లక్షల జలజీవన్ మిషన్ నిధులతో తలపెట్టిన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ముఖ్యంగా రహదారులు డ్రైనేజీ నిర్మాణాలు త్రాగునీరు వంటి సౌకర్యాలు కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు చెప్పారు. సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా సంక్రాంతి సమయంలో సర్దార్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలు పడవలు పతంగులు ఈత పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. అమలాపురం బొబ్బర్లంక ఆర్ అండ్ బి రోడ్‌లో వద్దిపర్రు నుండి బొబ్బర్లంక వరకు 70 లక్షలతో మరమ్మత్తులు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రావులపాలెం బ్రిడ్జి నుండి ఏటిగట్టు మీదుగా వాడపల్లి వరకు ఏడు కిలోమీటర్లు మేర అభివృద్ధి చేసేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరు కోట్లు నిధులు విడుదల చేశారని చెప్పారు. అలాగే వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు చెప్పారు. డార్మెటరీ విశ్రాంతి గదులు నిర్మించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. త్వరలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి రామ్ నారాయణ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, మండల టిడిపి అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణంరాజు, ఎంపీడీవో బి.కే.ఎస్.ఎస్.వెంకట్ రామన్, ఎంఈఓ వర ప్రసాదరావు, డిప్యూటీ తాసిల్దార్ రామచంద్ర మూర్తి, క్లస్టర్ ఇంచార్జ్ ముళ్ళపూడి భాస్కరరావు, సొసైటీ అధ్యక్షులు ముదునూరి రాంబద్ర రాజు, మాజీ ఎంపీపీ పిఎస్ రాజు, సర్పంచులు మెర్ల శ్రీరామచంద్రమూర్తి, జుజ్జవరపు శ్యామల హరిబాబు, నరాలశెట్టి సుబ్బలక్ష్మి వెంకన్న, మాజీ సర్పంచ్ జల్లి కామేశ్వరరావు, తెలుగు యువత అధ్యక్షులు వెచ్చ అనిల్ కుమార్, దండు రాంబాబు, నాగిరెడ్డి సత్యనారాయణ, తోట రజిని, సర్పంచ్‌లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మందేశ్వర స్వామి వారి క్యాలెండర్ ఆవిష్కరణ



**కొత్తపేట,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని మందపల్లి గ్రామంలో వేంచేసిన శ్రీ మందేశ్వర (శనేశ్వర)స్వామి వారి చిత్రంతో కూడిన 2026 క్యాలెండర్ ను బుధవారంఎమ్మెల్యేబండారు సత్యానందరావు వాడపాలెంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులుఅందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఆలయ అనువంశిక ధర్మకర్త గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు ని ఆలయానికి ఆహ్వానించి చరిత్రలో నిలిచిపోయేలా బ్రహ్మాండమైన కార్యక్రమాన్నిఏర్పాటుచేసి గౌరవించుకునేందుకు తగిన ఆలోచన చేసి ముందుకు వెళదామని గ్రామస్తులతో ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.అందుకు తగిన ప్రణాళికలు రూపొందించాలని ఆలయ అధికారులకు గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మందపల్లి ఎంపీటీసీ సిద్ధంశెట్టి వీర వెంకట సత్యనారాయణ, ఆలయకార్యనిర్వాహణ అధికారి డి.సురేష్ బాబు,దేవస్థానం మాజీ చైర్మన్ మాజీ చింతం విజయ కృష్ణ,మాజీ జెడ్పిటిసి ధరణాల రామకృష్ణ, దేవస్థానం మాజీ చైర్మన్ బండారు సూర్యనారాయణ, ఆలయ కార్యవర్గ సభ్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సీపీ పిఏసి మెంబర్‌గా వంగా గీతా విశ్వనాధ్



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ పీఏసీ (పొలిటికల్ అడ్వైజరీ కమిటీ)మెంబర్‌గాపిఠాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎంపీ వంగా గీత విశ్వనాథ్ నియమితులయ్యారు.ఈ మేరకు పార్టీ కార్యాలయం నుంచి బుధవారం ప్రకటన విడుదల చేశారు. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు పేర్కొన్నారు. వైస్సార్సీపీ పార్టీ పొలిటికల్ అడ్వైజర్ కమిటీ మెంబర్ గా వంగా గీత విశ్వనాథ్ నియమితులవడం పట్ల ఆ పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం

### వాడపల్లి గ్రామం, ఆత్రేయపురం మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

## బహిరంగ వేలం / సీల్డ్ టెండరు / ఇ-టెండరు ప్రకటన

డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, వాడపల్లి గ్రామం, శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానము నందు గుమ్మటాలు వేసుకునే హక్కునకు, గృహ సంకల్పం హక్కుకు, ఆలయంలో అవసరం అయినప్పుడు ప్రతి శనివారం దేవస్థానం చెప్పిన విధముగా చేయుటకు సెక్యూరిటీ సిబ్బందిని సరఫరా చేయు హక్కుకు మరియు దిగువ తెలిపిన ఐటెంలకు ది. 01-01-2026 నుండి ది. 31-12-2026 వరకు 1 సంవత్సర కాలపరిమితికి ది.26-12-2025 శుక్రవారం నిర్వహించుటకు బహిరంగ వేలం, బాక్స్ టెండరు, E-టెండరు కోరడమైనది. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ చేసుకొను ది. 17-12-2025 నుండి www.apeprocurement.gov.in ద్వారా లాగిన్ అయి విధముగా పొందవలెను.

| వ.నెం. | టెండరు వివరములు | ధరావత్తు | పాట వివరములు |
|---|---|---|---|
| 1. | షామియానాలు ఏర్పాటు చేసే హక్కునకు ది. 01-01-2026 నుండి ది. 31-12-2026 వరకు. | రూ.20,000 | బాక్స్ టెండరు దాఖలు : ది.26-12-2025 ఉదయం గం.11.00లకు<br>బాక్స్ టెండరు తెరుచు సమయం : ది.26-12-2025 ఉదయం గం.12.00<br>బహిరంగ వేలం సమయం ది.26-12-2025 ఉదయం గం.11.05 నుండి |
| 2. | పాత న్యూస్ పేపర్స్, ఖాళీ సంచులు మరియు అట్ట పెట్టెలు మాత్రమే తీసుకునిపోవు హక్కునకు ది.01-01-2026 నుండి ది.31-12-2026 వరకు. | రూ.1,000 | బాక్స్ టెండరు దాఖలు : ది.26-12-2025 ఉదయం గం.11.00లకు<br>బాక్స్ టెండరు తెరుచు సమయం : ది.26-12-2025 ఉదయం గం.12.00<br>బహిరంగ వేలం సమయం ది.26-12-2025 ఉదయం గం.11.05 నుండి |
| 3. | పాత ఇనుప సామాన్లు మాత్రమే తీసుకునిపోవు హక్కునకు ది.01-01-2026 నుండి ది.31-12-2026 వరకు. | రూ.2,000 | బాక్స్ టెండరు దాఖలు : ది.26-12-2025 ఉదయం గం.11.00లకు<br>బాక్స్ టెండరు తెరుచు సమయం : ది.26-12-2025 ఉదయం గం.12.00<br>బహిరంగ వేలం సమయం ది.26-12-2025 ఉదయం గం.11.05 నుండి |
| 4. | గోశాల వద్ద గోమయం (పాచి పెంట) మాత్రమే తీసుకుని పోవు హక్కునకు ది.01-01-2026 నుండి ది.31-12-2026 వరకు. | రూ.10,000 | బాక్స్ టెండరు దాఖలు : ది.26-12-2025 ఉదయం గం.11.00లకు<br>బాక్స్ టెండరు తెరుచు సమయం : ది.26-12-2025 ఉదయం గం.12.00<br>బహిరంగ వేలం సమయం ది.26-12-2025 ఉదయం గం.11.05 నుండి |
| 5. | ఖాళీ నెయ్యి, నూనె డబ్బాలు మరియు ఖాళీ పెరుగు బకెట్లు మాత్రమే తీసుకునిపోవు హక్కునకు ది.01-01-2026 నుండి ది.31-12-2026 వరకు. | రూ.5,000 | బాక్స్ టెండరు దాఖలు : ది.26-12-2025 ఉదయం గం.11.00లకు<br>బాక్స్ టెండరు తెరుచు సమయం : ది.26-12-2025 ఉదయం గం.12.00<br>బహిరంగ వేలం సమయం ది.26-12-2025 ఉదయం గం.11.05 నుండి |
| 6. | గోశాలయందు గోవులకు ఎండు గడ్డి సరఫరా చేయు హక్కునకు ది.01-01-2026 నుండి ది.31-12-2026 వరకు. | రూ.5,000 | బాక్స్ టెండరు దాఖలు : ది.26-12-2025 ఉదయం గం.11.00లకు<br>బాక్స్ టెండరు తెరుచు సమయం : ది.26-12-2025 ఉదయం గం.12.00<br>బహిరంగ వేలం సమయం ది.26-12-2025 ఉదయం గం.11.05 నుండి |
| 7. | పార్కింగ్ ప్రదేశము నందు తాత్కాలిక షాపులు 10x10x10 కొలతలతో షాపు నెం.35, 38, 39, 40, 41, 45, 49, 54, 62, 63, 66, 67,68,69,70,75,76,47,48,74,77. | రూ.50,000 | బాక్స్ టెండరు దాఖలు : ది.26-12-2025 ఉదయం గం.11.00లకు<br>బాక్స్ టెండరు తెరుచు సమయం : ది.26-12-2025 ఉదయం గం.12.00<br>బహిరంగ వేలం సమయం ది.26-12-2025 ఉదయం గం.11.05 నుండి |
| 8. | పడితరం నందు 4 కిరాణా ఐటెములు సప్లయ్ చేయు హక్కునకు ది.01-01-2026 నుండి ది.31-12-2026 వరకు. | రూ.2,00,000 | ది.17-12-2025 తేదీ నుండి ది.30-12-2025 వరకు e-టెండరు దాఖలు చేసుకొనవచ్చును. ది.31-12-2025 నాడు టెండర్లు open చెయ్యబడును. |
| 9. | ప్రొవిజన్స్ నందు 6 కిరాణా ఐటెములు సప్లయ్ చేయు హక్కునకు ది.01-01-2026 నుండి ది.31-12-2026 వరకు. | రూ.2,00,000 | ది.17-12-2025 తేదీ నుండి ది.30-12-2025 వరకు e-టెండరు దాఖలు చేసుకొనవచ్చును. ది.31-12-2025 నాడు టెండర్లు open చెయ్యబడును. |
| 10. | శ్రీ స్వామివారి ఆలయం నందు శానిటేషన్ చేయుటకు స్వీపర్స్ సప్లయ్ చేయు హక్కునకు | రూ.20,000 | బాక్స్ టెండరు దాఖలు : ది.26-12-2025 ఉదయం గం.11.00లకు<br>బాక్స్ టెండరు తెరుచు సమయం : ది.26-12-2025 ఉదయం గం.12.00<br>బహిరంగ వేలం సమయం ది.26-12-2025 ఉదయం గం.11.05 నుండి |
| 11. | శ్రీ స్వామివారి ఆలయం నందు సులభ్ కాంప్లెక్స్‌ల నందు పనిచేయు స్కావెంజర్స్ సప్లయ్ చేయు హక్కునకు | రూ.20,000 | బాక్స్ టెండరు దాఖలు : ది.26-12-2025 ఉదయం గం.11.00లకు<br>బాక్స్ టెండరు తెరుచు సమయం : ది.26-12-2025 ఉదయం గం.12.00<br>బహిరంగ వేలం సమయం ది.26-12-2025 ఉదయం గం.11.05 నుండి |

e-టెండరు వివరముల కొరకు https://tender.eprocurement.gov.in నందు పొందగలరు.

**ముఖ్య షరతులు :**

1) ధరావత్తు – Tender Deposit, The Executive Officer, Sri Venkateswara Swamy Temple, Vadapalli పేరున ఏదైన జాతీయ బ్యాంకు నుండి D.D. తీసి జతపర్చవలెను. మిగతా వివరములకు సంప్రదించవలసిన ఫోన్ నెం : 08855-271888, Whatsapp : +91-9491000085.
2) టెండరు షెడ్యూలు ది.21-11-2025 నుండి ది.10-12-2025 సా.5.00 వరకూ మాత్రమే ఆఫీసు పనిచేయు వేళలో దేవస్థానం ఆఫీసు నందు రూ.500/- రుసుము చెల్లించి పొందగలరు.
3) పూర్తి షరతులు కార్యాలయము నందు పొందవలెను.
4) E-టెండర్ నందు పాల్గొనే టెండరుదారులు దరఖాస్తు ధర రూ.500/- మరియు ధరావత్తు online ద్వారా చెల్లించవచ్చును. ఇట్టి టెండరుదారులు సదరు రశీదుతో బహిరంగ వేలం నందు పాల్గొనవచ్చును.

తేదీ : 17-12-2025

స్థలం : వాడపల్లి

నల్లం సూర్య చక్రధరరావు,
డిప్యూటీ కమిషనరు & కార్యనిర్వహణాధికారి

సూర్య
www.suryaa.com

మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# సినీ నటి వాసుకీ (పాకీజా)ను ఆదుకుంటాం

- బొబ్బర్లంక వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న పాకీజా
- పరామర్శించి, ఆర్థికసాయం చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** తెలుగు సినిమాలలో వెలుగు వెలిగి నేడు దీన స్థితిలో మండలంలోని బొబ్బర్లంక గ్రామంలోని శ్రీరామ వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న నటి వాసుకీ (పాకీజా) ను ఆదుకుంటామని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. ఆశ్రమానికి వెళ్లి ఆమెను పరామర్శించారు. తెలుగు సినీ ప్రేక్షకులకు 'పాకీజా'గా సుపరిచితమైన సీనియర్ నటి వాసుకీ ప్రస్తుతం దయనీయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఒకప్పుడు 60కి పైగా తెలుగు సినిమాల్లో నటించి, తన కామెడీతో ప్రేక్షకులను అలరించిన ఈ మహానటి, నేడు వృద్ధాశ్రమంలో తలదాచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడుకు చెందిన నటి అయినప్పటికీ, మోహన్ బాబు నటించిన అసెంబ్లీ రౌడీ చిత్రంతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైన వాసుకీ (పాకీజా) ఆ తర్వాత అనేక చిత్రాల్లో నటించి ఏపీ, తెలంగాణ ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారు. అయితే వయస్సు, ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్రస్తుతం తీవ్ర కష్టాల్లో ఉన్నారన్నారు. ఆమె పరిస్థితి తెలుసుకున్న సినీనటుడు మోహన్ బాబు, ఆయన తనయుడు మంచు విష్ణు కంటి చికిత్స కోసం రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందించినట్లు పాకిజా తెలిపారు. అలాగే మెగాస్టార్ చిరంజీవి కుటుంబం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనకు అండగా నిలిచారని ఆమె తెలిపారన్నారు ఈ నేపథ్యంలో ఆమె ఎమ్మెల్యే ను కలిసి, ఇక్కడ జీవించేందుకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే స్వయంగా పాకీజా ఉంటున్న వృద్ధాశ్రమానికి వెళ్లి ఆమెను పరామర్శించి, ఈ సందర్భంగా ఆయన కొంత ఆర్థిక సహాయం అందించి, శాలువాతో సత్కరించారు. అలాగే పాకీజాకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, అవసరమైన సహాయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపిస్తామని భరోసా ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల అభిమానాన్ని తాను ఎప్పటికీ మరువలేనని,ఈ రాష్ట్రంలో అందరూ తనకు అండగా నిలవడం ఎంతో ఆనందంగా ఉందని నటి పాకీజా భావోద్వేగంగా తెలిపారు. ఒకప్పుడు తెరపై నవ్వులు పూయించిన మహానటి, నేడు వృద్ధాశ్రమంలో జీవనం సాగించడం సినీ పరిశ్రమలో సీనియర్ కళాకారుల పరిస్థితికి అద్దం పడుతోందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఎమ్మెల్యే వెంట మండల టిడిపి అధ్యక్షులు కూసం పూడి రామకృష్ణంరాజు, క్లస్టర్ ఇంచార్జ్ ముళ్లపూడి భాస్కరరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు వెచ్చ అనిల్, జల్లి కేశవరావు తదితరులు ఉన్నారు.

# కాకినాడలో ఘనంగా 'పెన్షనర్స్ డే' వేడుకలు




- బసవా ప్రభాకరరావుకు సన్మానం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కాకినాడ జిల్లా బ్రాంచ్ ఆధ్వర్యంలో బుధవారం 'పెన్షనర్స్ డే' వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక గాంధీనగర్ పార్కులోని పెన్షనర్స్ కార్యాలయంలో జరిగిన ఈ సభకు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.వి.వీరభద్రస్వామి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సేవలను కొనియాడారు. అనంతరం సీనియర్ పెన్షనర్ బసవా ప్రభాకరరావును ఎమ్మెల్సీ చేతుల మీదుగా శాలువాతో సత్కరించి, మొమెంటో అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకరరావు మాట్లాడుతూ తనను సన్మానించిన ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి, పలువురు విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇతర క్లబ్‌లకు ఆదర్శంగా రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలు

- రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా.కళ్యాణ్ చక్రవర్తి




**కాకినాడ, మేజర్ న్యూస్ :** రోటరీ క్లబ్ కాకినాడ సెంట్రల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫిజి యోథెరపి సెంటర్ వుమెన్ ఎంపవర్మెంట్ సెంటర్, స్కిల్ డవలప్మెంట్ సెంటర్ ద్వారా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు ఇతర క్లబ్లకు ఆదర్శంగా నిలుస్తున్నాయని రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా.కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు.

కాకినాడ ఎన్.ఎఫ్.సి.ఎల్. రోడ్‌లో గల రోటరీ క్లబ్ కాకినాడ సెంట్రల్ చారిటబుల్ ట్రస్ట్ భవనంలో రోటరీ క్లబ్ కాకినాడ సెంట్రల్ కు డిస్ట్రిక్ట్ గవర్నర్ అధికార పర్యటన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొనేందు విచ్చేసిన రోటరీ డిస్ట్రిక్ గవర్నర్ డా. కళ్యాణ్ చక్రవర్తికి క్లబ్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో బాగంగా తొలుత క్లబ్ ప్రతి నెల నిర్వహిస్తున్న పెన్షన్ కార్యక్రమంలో గవర్నర్ డా.కళ్యాణ్ చక్రవర్తి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేసారు. ఈసందర్భంగా గవర్నర్ డా.కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ రోటరీ క్లబ్ కాకినాడ సెంట్రల్ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. అనంతరం జరిగిన క్లబ్ సమావేశానికి క్లబ్ ప్రెసిడెంట్ సి.వి.ఉమా అధ్యక్షత వహించగా డిస్ట్రిక్ట్ గవర్నర్ డా.కళ్యాణ్ చక్రవర్తి ముఖ్యఅతిథిగాను అసిస్టెంట్ గవర్నర్ అప్పసాని కృష్ణకుమారి విశిష్ట అతిథిగా పాల్గొన్నారు.

కార్యక్రమంలో బాగంగా క్లబ్ నిర్వహించిన పలు సేవా కార్యక్రమాలలో గవర్నర్ కళ్యాణ్ చక్రవర్తి పాల్గొని లబ్ధిదారులకు ఉపకరణాలు చెక్కులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా గవర్నర్ డా.కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ రోటరీ క్లబ్ కాకినాడ సెంట్రల్ క్లబ్ ద్వారా నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు ఇతర క్లబ్లకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ డా.కళ్యాణ్ చక్రవర్తిని క్లబ్ సీనియర్ సభ్యుడు కె.వి.బి.శర్మ సాలువా కప్పి పుష్పగుచ్చం అందించి జ్ఞాపిక బహుకరించి ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ వీరబాబు ట్రెజరర్ శ్రీనివాస్ దామెర, ఎపెక్స్ మూర్తి, పాస్ట్ ప్రెసిడెంట్ వాకచర్ల సూర్యం, బండారు సాయిరామ్, కె.ఎస్.మూర్తి, వెంకటలక్ష్మీ, విద్యాసాగర్, మట్టా ఉమా, సి.సత్యనారాయణ, కె.వి.బి. శర్మ, హరిబాబు, రామ్ ప్రసాద్, మేడిశెట్టి వెంకటరమణ, పలువురు క్లబ్ సభ్యులు, మహిళా స్వయం శక్తి సంఘం మహిళలు పాల్గొన్నారు.

## పండుగల వేళ 'స్మార్ట్' ప్లాన్...

# కాకినాడలో ట్రాఫిక్ చిక్కులకు చెక్!

- డిసెంబర్ 21 నుంచి షాపుల వద్ద సెక్యూరిటీ గార్డులు తప్పనిసరి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** క్రిస్మస్, నూతన సంవత్సరం మరియు సంక్రాంతి వేడుకల నేపథ్యంలో కాకినాడ నగరంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు మున్సిపల్ యంత్రాంగం నడుం బిగించింది. బుధవారం వాణిజ్య సంస్థల యజమానులు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో మున్సిపల్ కమిషనర్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారులకు పలు నిబంధనలు విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

కీలక నిర్ణయాలు ఇవే..

- పార్కింగ్ క్రమబద్ధీకరణ : డిసెంబర్ 21 నుంచి ప్రతి షాపు వద్ద శిక్షణ పొందిన సెక్యూరిటీ గార్డులు ఉండాలి, వాహనాలు రోడ్డుపైకి రాకుండా చూడాల్సిన బాధ్యత యాజమాన్యాలదే.. నిఘా నీడన ప్రతి షాపు ప్రవేశ ద్వారం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి, చెత్త నియంత్రణ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలి. డ్రైనేజీల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవు.
- ఆటోమేటిక్ ఛాలాన్లు : నగరం మొత్తం 20 ప్రధాన కూడళ్లలో రూ. 80 లక్షల వ్యయంతో సీసీ కెమెరాల నిఘాను ఏర్పాటు చేస్తున్నామని, నిబంధనలు మీరితే ఆటోమేటిక్ ఛాలాన్లు జనరేట్ అవుతాయని అధికారులు స్పష్టం చేశారు. 'నగర ప్రజల సౌకర్యార్థం వ్యాపారులు సహకరించాలి. డబుల్ పార్కింగ్ చేసే వారిపై మరియు నిబంధనలు అతిక్రమించే సంస్థలపై కఠినంగా వ్యవహరిస్తాం' అని హెచ్చరించారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ పోలీసులు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## చిలుమూరు గ్రామపంచాయతీని సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్





**చింతూరు,మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరు మండలంలోని బుధవారం జిల్లా గ్రామ పంచాయతీ అధికారి కె.పి.చంద్ర శేఖర్ చిడుమూరు గ్రామ పంచాయతీని సందర్శించారు. అనంతరం చిడుమూరు గ్రామస్తులకు తడి చెత్త, పొడి చెత్త సేకరణ మరియు ఐవిఆర్ఎస్ సందేశములపై సిబ్బందికి అవగాహన కల్పించారు. చిడుమూరు గ్రామ పంచాయతీ లోని అసంపూర్తిగా ఉన్న సచివాలయమును పరిశీలించి కార్యాలయం విధులు నిర్వహించడానికి మరమ్మతులు తక్షణమే చేయించవల సినదిగా పంచాయతీ కార్యదర్శి గోపాలకృష్ణను ఆదేశించారు.

ఈ పర్యటనలో భాగంగా చిడుమూరు మరియు చింతూరు పంచాయితీల ద్వారా చెత్త నుండి సంపద కేంద్రాలను మరియు చట్టి సచివాలయ భవనమును పరిశీలించారు. అనంతరం చింతూరు మండల పరిషత్ కార్యాలయము నందు చింతూరు డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులకు సమావేశం ఏర్పాటు చేసి ఇంటి పన్నుల వసూలు గురించి చర్చించారు.

సచివాలయ భవనాల పనులు పిఆర్ వన్, యాప్ భాధ్యతలు తదితర అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో చింతూరు డివిజన్ అభివృద్ధి అధికారి విజయ్ కుమార్, నాలుగు మండలాల ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, చింతూరు ఆర్డబ్ల్యుఎస్ ఏఈ, ట్రైబల్ వెల్ఫేర్ ఏఈ, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల ప్రోత్సాహం ద్వారా విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తు





– డి.ఎస్.పి శ్రీకాంత్

**రాజమండ్రి, మేజర్ న్యూస్ :** స్థానిక తిలక్ రోడ్‌లోని గుంటూరు ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల రాజమండ్రి మరియు కాకినాడ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో 27వ క్రీడా దినోత్సవం రాజమండ్రి రైల్వే క్వార్టర్స్ మైదానంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజమహేంద్రవరం డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వై.శ్రీకాంత్ పాల్గొన్నారు. క్రీడా జ్యోతిని వెలిగించి స్పోర్ట్స్‌మీట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం శాంతికి ప్రతిరూపంగా పావురాలను అందరూ కలిసి ఎగురవేశారు. క్రీడాకారులను ఉద్దేశించి డిఎస్పి శ్రీకాంత్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులలో శారీరక బలాన్ని మానసిక ఉత్తేజాన్ని పెంచుతాయని తెలియజేశారు. ప్రతి రోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని కోరారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థల రీజనల్ ఇంచార్జ్ తోట ఉమారాణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రీడోత్సవం నిర్వహించడం వల్ల విద్యార్థులలో దాగివున్న క్రీడా స్ఫూర్తిని, పటిమను వెలికి తీసి వారిని భావి భారతదేశానికి మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేయడమే మా పాఠశాల చైర్మన్ ఫ్రాన్సిస్ రెడ్డి ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. విద్యాబోధనతోపాటు క్రీడలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు ప్రోత్సాహం కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు డైరెక్టర్ విజయభాస్కర్ రెడ్డి, జోసెఫ్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

క్రీడోత్సవాలకు రాజమండ్రి ప్రిన్సిపాల్ జి.నాగమణి స్వాగతం ఉపన్యాసం చేస్తూ పాఠశాల స్థాయిలో పిల్లలకు క్రీడల పట్ల అభిరుచి పెంచేందుకు పాఠశాల యాజమాన్యం అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని దానివల్ల విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యంగా ఎదిగేందుకు మరియు చదువులలో ఉత్సాహంగా పాల్గొంటారని ఆమె అన్నారు. ప్రస్తుత కాలంలో క్రీడలకు మంచి వాతావరణం కల్పిస్తున్న ప్రభుత్వాలకు మరియు పాఠశాల యాజమాన్యానికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు. రాజమండ్రి ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ పి.ఉషా మాధురీ, కాకినాడ ప్రిన్సిపాల్ టి.యల్.వేణి మరియు ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కూటమి ప్రభుత్వానికి సాధ్యం

– ఎమ్మెల్యే మద్దిపాటి



**గోపాలపురం, మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీను నెరవేర్చి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుపాటి పురందరేశ్వరితో కలిసి కేంద్ర రవాణా మరియు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ ఘట్కరిని ఆయన చాంబర్లో బుధవారం కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని కేంద్రమంత్రికి అందజేశారు. అందరూ భాగంగా జాతీయ రహదారులపై అండర్ పాస్‌లు , సర్వీస్ రోడ్ల విస్తరణ పై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎం. నాగులపల్లి నుండి ఫ్లైఓవర్ వరకు సర్వీస్ రోడ్ విస్తరణ, పుల్లలపాడు వద్ద అండర్ పాస్ నిర్మాణం, నల్లజర్ల నుంచి లక్ష్మీ థియేటర్ వరకు సర్వీస్ రోడ్డు విస్తరణ, అచ్చన్న పాలెం నుండి నల్లజర్ల వరకు సర్వీసు రోడ్డు విస్తరణ, అనంతపల్లి నుండి టోల్ ప్లాజా వరకు సర్వీస్ రోడ్ విస్తరణ, తదితర అంశాలను కేంద్ర మంత్రి నితిన్ ఘట్కరికి ఎమ్మెల్యే మద్దిపాటి వివరించారు. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఇచ్చిన ప్రతిపాదనలపై మంత్రి నితిన్ ఘట్కరి సానుకూలంగా స్పందించినట్లు మద్దిపాటి తెలిపారు.

నియోజకవర్గ పరిధిలో జాతీయ రహదారికి అనుసంధాన రోడ్ల విషయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్ళడానికి సహకరించిన రాజమహేంద్రవరం ఎంపి దగ్గుపాటి పురంధరేశ్వరికి ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కృతజ్ఞతలు తెలిపారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి


– ఐటీడీఏ పివో స్మరణ్ రాజ్





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధులకు ఉచిత మందులు అందజేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. మారేడుమిల్లి మండలంలోని మారేడుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, దేవరపల్లి గిరిజన సంక్షేమ శాఖ బాలురు వసతి గృహాన్ని, దేవరపల్లి గ్రామంలోని రబ్బర్ ప్లాంటేషన్ న్ని ప్రాజెక్ట్ అధికారి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చిన రోగులకు వెంటనే స్పందించి రక్త నమూనాలు అవసరమైనచో రక్త పరీక్షలు చేసి ఆయా వ్యాధులకు మందులు అందజేయాలని ఆయన అన్నారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో పెట్టాలని ఆయన అన్నారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంతమంది వైద్యాధికారులు ఉన్నది, ఎంతమంది సిబ్బంది ఉన్నది అదేవిధంగా ప్రతిరోజు ఎంతమంది రోగులు ఆసుపత్రికి వచ్చుచున్నది ఆయన ఆరా తీశారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది, ఎంతమంది బాలింతలు ఉన్నది ఆయన ఆరా తీశారు. ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న రోగులను వైద్య సేవలు ఏ విధంగా అందుచున్నది ఆయన అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా దేవరపల్లి గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలని ప్రాజెక్టు అధికారి పరిశీలించి ఈ పాఠశాలలో ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది, ఎంతమంది విద్యార్థులున్నది ఆయన ఆరా తీశారు. విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూ అమలు చేయాలని ఆయన అన్నారు. విద్యార్థులకు ఒకటికి రెండుసార్లు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యను బోధించాలని ఆయన అన్నారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు తీసుకో వాలని ఆయన అన్నారు. విద్యార్థులకు ప్రతిరోజు కాచి చల్లార్చిన త్రాగు నీరు అందించాలని ఆయన అన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు అర్థమవుచున్నది లేనిది విద్యార్థులను ప్రాజెక్ట్ అధికారి క్లాస్ రూమ్లలో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రబ్బర్ పరిశీలించారు. రబ్బరు ప్లాంటేషన్ ద్వారా మొక్కలు వేసిన ఎన్ని సంవత్సరాల నుండి ఆదాయం వస్తుంది అదేవిధంగా ఎన్ని సంవత్సరాల వరకు రబ్బర్ టాపింగ్ చేయవచ్చు ఆయన ఆరా తీశారు. రబ్బర్ ప్రాసెసింగ్ ఏ విధంగా చేయుచున్నది ఆయన పరిశీలిం చారు. ప్రాజెక్ట్ అధికారి వారి వెంట ప్రాజెక్ట్ హర్టికల్చర్ అధికారి పి. దేవదానం, సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారి జె.శంబుడు, ప్రధానోపాధ్యాయులు డి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రామానుజన్ జాతీయస్థాయి మ్యాథ్స్ ఒలింపియాడ్ పరీక్షలో ఆదిత్య విద్యార్థుల ప్రభంజనం




**కాకినాడ, మేజర్ న్యూస్ :** బుధవారం ప్రకటించిన రామానుజన్ మ్యాథ్స్ ఒలింపియాడ్ పరీక్షా ఫలితాలలో ఆదిత్య హైస్కూల్ గంగరాజునగర్ విద్యార్థులు జాతీయస్థాయిలో షేక్ అబ్దుల్ షాహుల్ నవాజ్ (7వ తరగతి) 1వ ర్యాంకును, ధైర్య సుమిత్ రామ (9వ తరగతి) 1వ ర్యాంకును సాధించారు. జిల్లాస్థాయిలో అన్నమదేవర అభిరామ్ (6వ తరగతి) 1వ ర్యాంకును, మోతూరి క్రిమ్‌సన్ (8వ తరగతి) 2వ ర్యాంకును, గుడివాడ వెంకట శివరామ అఖిలేష్ (9వ తరగతి) 1వ ర్యాంకును, దంగేటి రోహిత్ బాబు (10వ తరగతి) 2వ ర్యాంకును సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ జె.మొయినా తెలిపారు. ఈ ర్యాంకులు సాధించిన విద్యార్థులను మరియు విజయానికి కారకులైన ఉపాధ్యాయులను ఆదిత్య సంస్థల ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి అభినందించారు.

## పుట్టింటికి వచ్చిన మారెమ్మ అమ్మవారు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని ఉచ్చిలి గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత మారెమ్మ అమ్మవారు బుధవారం మెట్టినింటి నుండి పుట్టింటికి వచ్చారు. అమ్మవారిని బ్రాండ్ మేళా తాళాలతో తీసుకువచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆసాదుల గరగ నృత్యాలు అలరించాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని చలివిడి పానకాలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. అమ్మవారి రాకతో సంక్రాంతి సందడి మొదలైంది. కార్యక్రమాన్ని తిలకించేందుకు వందలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## వెంకన్న హుండీ ఆదాయం రూ.1 కోటి 56 లక్షలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. 28 రోజులు కాలానికి రూ.1 కోటి 56 లక్షల 31 వేల 085 లు; బంగారం 27 గ్రాములు; వెండి 1 కేజీ 150 గ్రాములు; పలు విదేశీ కరెన్సీ నోట్లు సమకూరింది. ఈ లెక్కింపు కార్యక్రమంలో చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, అసిస్టెంట్ కమిషనర్ తనిఖీ అధికారి శ్రీనివాస్, ఈవో ఎం.సత్యనారాయణ, అర్చకులు, గ్రామస్తులు, బ్యాంకు సిబ్బంది ఉన్నారు.

## విద్యతోపాటు క్రీడలు కూడా ముఖ్యం

– ఎంపీపీ సత్యనారాయణ



**గోపాలపురం, మేజర్ న్యూస్ :** విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ అన్నారు స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సంసాద్ ఖేల్ మహోత్సవ 2025 మండలస్థాయి క్రీడా పోటీలను ప్రధానోపాధ్యాయులు పి.వెంకట కనక పద్మ అధ్యక్షతన బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి.రాజమనోహర్, పాఠశాల కోఆప్టెడ్ మెంబర్ ఈలి శరత్ బాబు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు భూరెడ్డి శ్రీనివాస్, టిడిపి నాయకులు మద్దిపేట రమేష్, దాతలు కూసం రామ్మోహన్ రెడ్డి, వెలగా శ్రీరామమూర్తి వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో ఖనిజ సంపద దోపిడి!




**– మైనింగ్ మాఫియా అక్రమాలపై చర్యలేవి?**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడిచి, పర్యావరణ కాలుష్యం, ప్రజా ఆరోగ్యానికి హాని కలిగిస్తున్న మైనింగ్‌లు నిలిపివేయాలని ఆదివాసీలు డిమాండ్ చేస్తున్నారు. ఐదవ షెడ్యూల్ భూభాగం అంటేనే భారత రాజ్యాంగంలో ఆదివాసుల రక్షణ కోసం అభివృద్ధి కోసం గుర్తించిన ప్రత్యేక భూభాగం. ఏజెన్సీ ప్రాంతాల్లో పూర్తి హక్కులు ఆదివాసులవే. ఏజెన్సీ ప్రాంతంలోని భూమి నీరు అడవి మరియు అందులోని పూర్తి సంపద పై పూర్తి హక్కు ఆదివాసులు కలిగి ఉన్నారు. ఆ హక్కులను కాల రాయటానికి ప్రభుత్వాలకు గాని ఆదివాసియేతరులకుగాని ఎటువంటి హక్కులు లేవు. బిర్సా ముండా, కొమరం భీమ్, కారం తమన్న దొర, పూరెం సింగరాజు దొర, గంటం దొర, మల్లు దొర వంటి వారి పోరాటాలు ఫలితంగానే ఆదివాసులకు అనేక హక్కులు కల్పించబడి ఉన్నాయి.బ్రిటిష్ ప్రభుత్వం హాయంలో 1874 షెడ్యూల్ డిస్ట్రిక్ట్ చట్టం, 1917 ఏజెన్సీ ట్రాక్స్ చట్టం, 1959లో వచ్చిన 1/59 ఎల్‌టిఆర్ చట్టం, 1/70 చట్టం 1996- 98 లో వచ్చిన పీసా చట్టం యొక్క ఉద్దేశాలు కూడా ఐదవ షెడ్యూల్ (ఆదివాసి ఏజెన్సీ ప్రాంతం) భూభాగంలోని భూమి, అడవి, నీరు మరియు అందులో గల ఖనిజ సంపదకి పూర్తి యాజమాన్యులు స్థానిక ఆదివాసి లేనని ప్రభుత్వాలకు గాని, నాన్ ట్రైబల్స్‌కి గాని వాటిపై ప్రత్యక్ష హక్కులు లేవని తెలియజేస్తున్నాయి. ఆ హక్కుల పరిరక్షణ కోసం ప్రత్యేక చట్టాలు ఎన్ని తీసుకువచ్చినప్పటికీ పాలకవర్గాలు, రాజకీయ పార్టీలు వాటిని నడిపించే నాన్ ట్రైబల్స్ ఎప్పుడు ఆదివాసి సంపదను దోచుకునే పనిలోనే ఉన్నారు, ఆదివాసులు వాటిని రక్షించుకోవడం కోసం ఉద్యమాలు చేస్తూ వారి జీవితాలు ఉద్యమాలలోని తెల్లారిపోతున్నాయి!. రాజ్యాంగం ఇచ్చిన ప్రత్యేక ఎస్టి రిజర్వేషన్ ద్వారా ఎన్నుకోబడిన ఆదివాసి ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు కూడా చివరికి వాళ్ళ బాధ్యతలు మరిచి పాలకవర్గాలకు నాన్ ట్రైబల్స్‌కు కొమ్ముకాస్తూ ఏజెన్సీ చట్టాలను అమలు చేయనివ్వకుండా ఏజెన్సీ సంపదను పరాయికరణ చేస్తున్నారు. ఏజెన్సీ సంపదను కాపాడుకోవడం కోసం ఎన్నో పోరాటాల ఫలితంగా తీసుకువచ్చిన 1/70 చట్టం అమలు చేయడంలో అధికారులు, పాలకులు, ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు. ఏ ప్రభుత్వాలు వచ్చిన మేము ఆదివాసుల పక్షపాతులం, ఆదివాసుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని మాయమాటలు చెప్పి ఏజెన్సీ సంపదను దోచుకుంటున్నారు. హక్కులు అమలు చేయాలని ప్రశ్నిస్తున్న గొంతులను శిక్షిస్తున్నారు. భారతదేశం సువిసాలమైన దేశం మాత్రమే కాదు, అపారమైన సంపదను కలిగిన దేశం కూడా!. ఆ సంపద అంతా కూడా ఆదివాసి ప్రాంతాలలోని ఖనిజ నిక్షేపల రూపంలో ఉన్నది. వాటిపై బహుళ జాతి కంపెనీల కన్ను పడింది. జిందాల్, వేదాంత వంటి అనేక మల్టీ నేషనల్ కంపెనీలు భారతదేశంలోని ఆదివాసి ప్రాంతాల్లో గల ఖనిజ సంపదను దోచుకుపోతున్నాయి. అదేవిధంగా రంపచోడవరం నియోజకవర్గంలో నల్ల రాయి క్వారీలు, గ్రానైట్ క్వారీలు బినామీల పేరుతో విచ్చలవిడిగా నిర్వహణలో ఉన్నాయి. ఈ మైనింగ్ వలన వాస్తవానికి ఆదివాసులకు ఒరిగేది ఏమీ లేదు. ఆదివాసీలు కేవలం బినామీలుగా ఉంటున్నారు సంపదను నాన్ ట్రైబల్స్ దోచుకుపోతున్నారు. మైనింగ్ మాఫియా ఆదివాసుల్లోనే కొంతమంది ఆదివాసి ద్రోహులను తయారుచేసి మైనింగ్ పై ప్రశ్నిస్తున్న మైనింగ్ వల్ల నష్టపోతున్న బాధితులపై దాడులు చేయించడం తప్పుడు కేసులు పెట్టించడం వంటి కుట్రలు చేస్తూ బెదిరింపులకు గురిచేస్తున్నారు. ఈ పాపంలో ఏజెన్సీలో పని చేస్తున్న అధికార వ్యవస్థ యొక్క భాగస్వామ్యం కూడా ఉంది. గత ఎనిమిది నెలలుగా నర్సాపురంలో గల నల్లరాయి క్వారీల వలన పంట పొలాల నష్టపోతున్నాయని ఇల్లు పగిలిపోతున్నాయని ఆరోగ్యం పాడవుతుందని చుట్టుపక్కల ప్రజలు గ్రామస్తులు నష్టం వాటిల్ల బాధితులు ఉద్యమాలు చేస్తున్న మైనింగ్ మాఫియాతో క్కుమ్మక్కైన అధికార యంత్రాంగం సమస్యపై దృష్టి సారించకుండా సమస్యలు తప్పు దోవ పట్టిస్తూ బాధితులకు అన్యాయం చేస్తుంది. గంగవరం మండలం ఓజు బంద గ్రామ ప్రాంతాల్లో మూడు నల్ల రాయి క్వారీలు నిర్వహణలో ఉన్నాయి వీటి వలన అనారోగ్యం పాలవుతున్నామని చుట్టుపక్కల గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. తమ పంట పొలాలు నష్టపోతున్నాయని, నివాస గృహాలు పగిలిపోతున్నాయని ఆందోళన చేస్తున్నారు. అయినప్పటికీ కూడా ప్రజా ప్రతినిధులు గాని అధికారులు కానీ పట్టించుకోకపోగా మరొక కొత్త క్వారీకి అనుమతులు ఇవ్వడం దారుణమైన విషయం. ఇక రంపచోడవరం మండలం చుప్పరిపాలెం గ్రానైట్ క్వారీ విషయానికొస్తే కోట్ల రూపాయల అవినీతి జరుగుతుంది. ఇప్పటివరకు ఆరుగురు సొసైటీ సభ్యులు మారిన అభివృద్ధి మాత్రం శూన్యం, అధికారులు ప్రజాప్రతినిధులు ఎవరికి అందినంత వారు దోచుకుంటున్నారే తప్ప పర్యావరణ పరిరక్షణ కోసం, ప్రజా ఆరోగ్యం పరిరక్షణ కోసం, ప్రజల ఆస్తుల పరిరక్షణ కోసం, ఆదివాసి గ్రామాల అభివృద్ధి కోసం పట్టించుకునే నాధుడు కరువయ్యాడు. ఇదేకాక అనేక క్వారీలు సరైన నిబంధనలు పాటించకుండా నిర్వహించబడుతున్నాయి క్వారీలలో పని చేస్తున్నటువంటి కూలీలు మరణించిన సందర్భాలు కోకొల్లులుగా ఉన్నాయి. ఇటువంటి సంఘటనలు బయటికి పోకుండా డబ్బులతో మేనేజ్ చేస్తున్నారు. అయినప్పటికీ ఐటిడిఏ యంత్రాంగం కానీ, ఖనిజ మరియు భూగర్భ శాఖ అధికారులు కానీ ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఏజెన్సీలో మైనింగ్ నిర్వహించబడాలి అంటే పిసా చట్టం ప్రకారం నిర్వహించాలి. కానీ అమాయక ఆదివాసులను మభ్యపెట్టి పిస గ్రామసభలను మేనేజ్ చేస్తూ తప్పుడు గ్రామసభలు నిర్వహించి మైనింగ్ లీజులు తీసుకొని తప్పుడు మార్గంలో మైనింగ్ లు నిర్వహిస్తున్నారు. ఇది చాలా మైనింగ్ వలన నష్టపోతున్న రైతులకు గాని, ఇల్లు పగిలిపోతున్న ప్రజలకు గాని, ఆయా గ్రామాల అభివృద్ధికి అభివృద్ధి నిధులు కేటాయించటం గాని ఇప్పటివరకు జరగలేదు. ఐదవ షెడ్యూల్ భూభాగంలో ఖనిజ సంపదపై పూర్తి హక్కు ఆదివాసులు దేనని, ఆ సంపద వినియోగం జరగాలంటే ప్రభుత్వాలు ఆదివాసి ప్రజల మధ్య మాత్రమే పిసా గ్రామ సభ నిబంధన మేరకు మైనింగ్స్ నిర్వహించబడాలని , మైనింగ్ వల్ల వచ్చే లాభాల్లో ఆదివాసి గ్రామాల అభివృద్ధికి కొంత నిధులు కేటాయించాలని, ప్రజల నివాసాల మధ్య ఎటువంటి మైనింగ్లు నిర్వహించరాదు అని సమతా జడ్జిమెంట్ లో సుప్రీంకోర్టు స్పష్టంగా పేర్కొన్నది. కానీ అటువంటి పరిస్థితులు ఏవి ఏజెన్సీలో జరుగుతున్న మైనింగ్ వ్యవస్థ కల్పించడం లేదు. ఏజెన్సీ సంపదను దోచుకుంటున్న మైనింగ్ మాఫియాకు అండగా ఉంటున్న ఆదివాసి బినామీలు తమ హక్కులపై అవగాహన పెంచుకోవాలని చట్టాల పరిరక్షణ కోసం ఉద్యమించాలని, అంతరించిపోతున్న ఏజెన్సీ సంపదను పరిరక్షించుకోవాలని భవిష్యత్ తరాల మనుగడకు ప్రస్తుత తరం ఆదివాసీలు మేలుకోవాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ కోరుతుంది. తాత్కాలిక అవసరాల కోసం ఏజెన్సీలోని ఖనిజ సంపదను నాన్ ట్రైబల్ కి దోచిపెడితే భవిష్యత్ తరాలకు మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, మైనింగ్ వ్యవస్థ వలన పర్యావరణ కాలుష్యం జరుగుతుంది, అడవులు అంతరించిపోతాయి, ప్రజా ఆరోగ్యం పాడైపోతుంది, ప్రజల ఆస్తులకు వ్యవసాయ భూములకు నష్టం జరుగుతుందని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను ఆవేదన వ్యక్తంచేసారు. ఆదివాసి మనగడ కోసం ఆదివాసీలు ఏజెన్సీలోని ఖనిజ సంపదను పరిరక్షించుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# జాతీయస్థాయి స్కేటింగ్ పోటీలకు అర్హత సాధించిన నూకల జాగ్వి

**– తల్లి లాయర్, తండ్రి సాఫ్ట్వేర్ ఇంజనీర్, తాత సొసైటీ ప్రెసిడెంట్**
**– నూకల జాగ్విని అభినందించిన మంత్రి దుర్గేష్, ఇతర జనసేన నాయకులు**

**పెరవలి, మేజర్ న్యూస్ :** జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీలకు నూకల జాగ్వి ఎంపిక అవడం పట్ల పెరవలి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన జనసేన నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కాపవరం గ్రామానికి చెందిన ప్రముఖ జనసేన నాయకుడు కాపవరం సొసైటీ అధ్యక్షుడు నందిప శ్రీనివాస్ చక్రవర్తి కుమార్తె నూకల దీపిక.. గోపీ దంపతుల కుమార్తె నూకల జాగ్వి వైజాగ్ గోపాల్ పట్నం ఆల్వార్ దాస్ పాలిటెక్నిక్ కాలేజ్ నందు ఎండ్యూరెన్స్ ఏపీ వారి ఆధ్వర్యంలో డిసెంబర్ 14వ తేదీన జరిగిన స్టేట్ లెవెల్ ఓపెన్ స్కేటింగ్ పోటీలలో వివిధ విభాగాలలో పోటీపడి సిల్వర్ మెడల్ మరియు బ్రాంజ్ మెడల్



సాధించింది. దీంతో ఈ గెలుపు ద్వారా పూణేలో జరుగు జాతీయస్థాయి స్కేటింగ్ పోటీలకు అర్హత సాధించింది. చిన్నతనం నుండి స్కేటింగ్ రేంజర్స్ అకాడమీ తణుకు నందు స్కేటింగ్ గురు వి.లావణ్య వద్ద నూకల జాగ్వి శిక్షణ పొందు తున్నారు.జాగ్వి తల్లి తణుకు కోర్టు నందు లాయర్‌గా పనిచేయుచుండగా తండ్రి సాఫ్ట్వేర్ ఇంజనీర్‌గా పని చేయుచు పెరవలిలో దీపిక కళ్యాణమండపం నిర్మించి నిర్వహించుచు న్నారు. నూకల జాగ్వి ఈ ఘనత సాధించిన విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ జాగ్విని అభినందించి ఆమెను ప్రోత్సహిస్తున్నం దుకు వారి తల్లిదండ్రులను తాతయ్యను అభినందించారు.

# తీర ప్రాంత భద్రతకు బలమైన చర్యలు, నైపుణ్యాభివృద్ధికి ఊతం

**– ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం శుభవార్త**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాల భద్రతను మరింత బలో పేతం చేస్తూ, సామాజికంగా వెనుకబడిన వర్గాల నైపుణ్యాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టినట్లు రాజ్యసభలో స్పష్టమైంది. ఎంపీ సానా సతీష్ బాబు అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ కేంద్ర మంత్రులు తుఫాన్ సన్నద్ధత, PM-DAKSH నైపుణ్య శిక్షణపై వివరాలు వెల్లడించారు.జాతీయ తుఫాన్ ప్రమాద నివారణ ప్రాజెక్టు (ఎన్‌సిఆర్‌ఎంపి)–దశ–1 కింద ఆంధ్రప్రదేశ్‌లో రూ.354.84 కోట్ల వ్యయంతో 219 బహుళోద్దేశ తుఫాన్ ఆశ్రయ కేంద్రాలు నిర్మించినట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తెలిపారు. ఈ దశ 2018లో పూర్తయ్యిందని, అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తీర భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చినట్లు పేర్కొన్నారు. కాకినాడలో 9 తుఫాన్ షెల్టర్లు ఉండగా, శ్రీకాకుళం, నెల్లూరు, కోనసీమ, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల్లోనూ విస్తృత కవరేజ్ ఉందన్నారు. ఈ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, ప్రాథమిక వైద్య సేవలు, దివ్యాంగులకు అనుకూల ఏర్పాట్లు, విపత్తులను తట్టుకునే నిర్మాణం వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఇదే సమయంలో, ౹ావీ–ణూఖూం (ప్రధాన్ మంత్రి దక్షత ఔర్ కౌశల్ సంపన్న హితగ్రాహి) పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లో 5,331 మందికి నైపుణ్య శిక్షణ అందించగా, అమలు సంస్థల ద్వారా రూ.493.77 లక్షల నిధులు వినియోగించినట్లు కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి బి.ఎల్.వర్మ తెలిపారు.

# టౌన్ హాల్ సేవలు శ్లాఘనీయం

**– వనమాడి మోహన్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణలో టౌన్ హాల్ చేస్తున్న సేవలు శ్లాఘనీయమని కాకినాడ అర్బన్ శాసనసభ్యులు వనమాడి కొండబాబు తనయుడు వనమాడి మోహన్ అన్నారు .బుధవారం ఉదయం స్థానిక లిటరరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో (టౌన్ హాల్) సుమారు లక్ష యాభై వేలు విలువ చేసే షోలాపూర్ దుప్పట్లను 500 మందికి వనమాడి మోహన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మోహన్ మాట్లాడు తూ టౌన్ హాల్ కమిటీ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్ర మాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా ఉన్నా రని టౌన్ హాల్ కమిటీ సభ్యులను ప్రశంసించారు. చలికాలంలో పేదలకు అవసరమైన షోలాపూర్ దుప్పట్లను పంపిణీ చేసే అవకాశం నాకు కలగజేసినందుకు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుకున్నారు. సభ్యుల ఆరోగ్య సంరక్షణతోపాటు సమాజానికి అవసరమైన సేవా కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చేపట్టడమే కాక విద్యాభివృద్ధికి స్కాలర్‌షిప్ రూపంలో కమిటీ సహాయం చేయడం గొప్ప విషయంగా వనమాడి మోహన్ కొనియాడారు. కమిటీ అధ్యక్షు లు వివిఎన్ సత్యనారాయణ (ఆనంద్) కార్యదర్శి వి.వి.సుబ్రహ్మణ్యే శ్వరరావు (మాస్టర్) ఉపాధ్యక్షులు డి.వి.ఎన్. రాజుల స్వీయ పర్యవేక్ష ణలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యదర్శి మాస్టర్ మాట్లాడుతూ పేదలకు దుపట్ల పంపిణీ కార్యక్రమానికి కమిటీ సభ్యులు సహాయ సహకా రాలు అందించాలని వారందరికీ ధన్యవాదాలు తెలుపుకున్నారు. టౌన్ హాల్ కమిటీ ఏ సేవా కార్యక్ర మం చేపట్టిన తమ వంతు సహకారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తు న్నారని మాస్టర్ అన్నారు. అధ్యక్షులు వెత్సా ఆనంద్ మాట్లాడుతూ త్వరలో టౌన్‌హాల్ సభ్యులకు ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించదల్చామని చెప్పారు. దుప్పట్లతోపాటు పళ్ళు బిస్కెట్లను కూడా కలిపి అందజేయడం జరిగిందన్నారు.

కార్యక్రమంలో జీవి రఘునాథ్, టౌన్ తెలుగుదేశం పార్టీ కమిటీ అధ్యక్షులు మల్లిపూడి వీరు, భామిరెడ్డి, పైడా శంకర్రావు, సిమకుర్తి బైరవమూర్తి, ఎల్.లక్ష్మణ్ రావు, బీ.ఎస్.కృష్ణ, భగవాన్, గొల్ల బాబుతో పాటు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

# విప్లవ వీరుల విగ్రహావిష్కరణ విజయవంతం చేయండి



**ఏలేశ్వరం, మేజర్‌న్యూస్ :** ఏలేశ్వరంలో భగత్ సింగ్, చారు మజుందార్ విగ్రహాల ఆవిష్కరణ విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గణేశ్వరరావు మాట్లాడుతూ

ప్రజా పోరాటాల వేదిక సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా ప్రజల గొంతుకై ప్రశ్నిద్దామన్నారు. అన్యాయాలను ప్రతిఘటిద్దాం అనే నినాదంతో ఏలేశ్వరంలో వినోద్ మిశ్రానగర్లో సిపిఐ ఎంఎల్. నాయకత్వంలో డిసెంబర్ 20 శనివారం ఉదయం. 10 గంటలకు ర్యాలీ ప్రారంభ మౌతోందన్నారు. భారత దేశ స్వాతంత్రం కోసం ఉరికంబాన్ని ముద్దాడిన షహీద్ భగత్ సింగ్ భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం అమరుడైన నక్సల్ బరి నాయకుడు కామ్రేడ్ చారు మజుందార్ విగ్రహాల ఆవిష్కరణకు. కామ్రేడ్ రమేష్ పట్నాయక్. మేలుకో ఆంధ్రప్రదేశ్. కో కన్వీనర్. మార్క్సిస్ట్ విశ్లేషకులు కామ్రేడ్ చండా భూషణం ఏపీ ఒరిస్సా ఆదివాసి గిరిజన సంఘం అధ్యక్షులు ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారున్నారు. ఉదయం10 గంటలకు ఏలేశ్వరం ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి సాంప్రదాయ కొమ్ము డాన్స్ తీన్మార్, కోలాటం, కోదుల దింశా,తప్పిడి గుళ్ళు. విప్లవ గేయాలతో ఆటపాటలు,గిరిజనుల విల్లంబులతో ప్రదర్శన డబ్బులతో నృత్యం. ర్యాలీగా వినోద్ మిశ్రా నగర్‌కి చేరి విగ్రహావిష్కరణలు అనంతరం చారు మజుందార్ భవనంలో మహాసభ జరుగు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. అలాగే మూడు పార్టీల కలయిక కూటమి ప్ర భుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినప్పటికీ ప్రజా సమస్యల పరిష్కరించడంలో విఫలమైందన్నారు. పంట నష్టపోయిన రైతులకు నిరుపేదలకు హౌసింగ్ కాలనీలు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఆడపిల్లల వివాహానికి ఆర్థిక సాయం,ఏలేశ్వరం నుండి జే అన్నవరం ప్రధాన రహదారి 10 సంవత్సరాల నుండి గోతుల తో చెడిపోయి ప్రమాదాలతో ఉన్నప్పటికీ పట్టించుకోని పాలక ప్రభుత్వ అధికారులు సంవత్సరాలు తరబడిన అప్పన్న పాలెం బ్రిడ్జి కూలిపోయి ఉన్నప్పటికీ నేటికీ కూడా మోక్షం లేదన్నారు. ఏలేశ్వరం మెయిన్ రోడ్ లో మూడు కోట్ల రూపాయల డ్రైనేజ్ నిర్మాణం గ్రాంటు దోపిడీకి గురై డ్రైనేజీలు నీరు వెళ్లలేని పరిస్థితి ఏలేశ్వరం నగర పంచాయతీ ఎదురుగా ఉన్న నరసరాజు చెరువు, నగర పంచాయతీ చైర్మన్ ఆక్రమించుకుని గెస్ట్ హౌస్ కట్టుకుంటే చూస్తా ఉంటున్న రెవెన్యూ మత్స్యశాఖ నగర పంచాయతీ కమిషనర్.ప్రభుత్వ అధికారులు.జాతీయ ఉపాధి హామీ పథకంలో కూలీలకు 250 రూపాయలు. ఇవ్వాల్సిన డబ్బులు మస్టర్లు 100 రూపాయలకే పరిమితంలో కూలీలకు ఉపయోగ పడలేని ఆడిట్ జరుగుతున్నది. ఏలేరు ప్రాజెక్టు సమీపంలో మట్టి మాఫియా అమ్మకాలు టిడిపి నాయకుల జేబీల్లోకి డబ్బు ప్రాజెక్టుకు ముప్పు ఈ సమస్యలపై సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ నిరంతరం పోరాటానికి సిద్ధంగా ఉందని. సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా ఆర్గినేజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు గంటేటి నాగమణి కందుల వరలక్ష్మి మచరపు రాజారావు. కందుల కృపా ప్రసాద్ పలప సుందరి, కందుల క్రాంతి కుమార్, అనకాపల్లి సూర్య కుమారి కందుల సునీత ఎలమర్తి మని గుర్రం రాజేశ్వరి పచ్చి మల్ల సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లాలో 4జి సెల్ టవర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

**– కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రికి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రైవేట్ పోటీని తట్టుకుని వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు కాకినాడ జిల్లాలో డిజిటల్ కనెక్టివిటీకి దూరంగా ఉన్న ప్రాంతాల్లో బిఎస్ఎన్ఎల్ కొత్త 4జి టవర్లు ఏర్పాటు చేయాలని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. బుధవారం లోక్ సభలో సప్లిమెంటరీ డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్ పై జరిగిన చర్చలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఈ అంశాన్ని లేవనెత్తారు. కాకినాడ జిల్లాలో ఏజెన్సీ, తీర ప్రాంతాల్లో చాలాచోట్ల సెల్యూలర్ టవర్లు అందుబాటులో లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో కమ్యూనికేషన్ అందక ప్రజలు ఇబ్బంది పడుతున్నారాని తెలిపారు, దీన్ని అధిగమించేందుకు కాకినాడ జిల్లాలో ఏలేశ్వరం, గండేపల్లి, పెద్దాపురం రూరల్ ప్రాంతాలు, ఉప్పాడ– కొత్తపల్లి తీర ప్రాంతాల వంటి కీలక ప్రదేశాల్లో 10 కొత్త బిఎస్ఎన్ఎల్ 4జి టవర్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు, కొత్త 4జి టవర్లు ఏర్పాటు కోసం ఇప్పటికే సంబంధిత



అధికారులకు వివరాలు అందించడం జరిగిందని, కేంద్రం వెంటనే స్పందించి త్వరితగతిన 4జి టవర్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

# మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళ డిగ్రీ & పి.జి విద్యార్థినులకు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకతగా అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ నేటి యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, మాదకద్రవ్యాలు ప్రపంచాన్ని పెనుభూతాల్లా పట్టి పీడిస్తున్నాయని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ జూన్ 26వ తేదీ మాదక ద్రవ్యాల వ్యతిరేకత దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలుపారు. మాదకద్రవ్యాలకు భానిసలై యువత ఎక్కువగా వివిధ అసాంఘిక కార్యక్రమలకు పాల్పడుతున్నారని అభిప్రాయపడ్డారు. మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలపై అవగాహన అవసరమని, ఇలాంటి కార్యక్రమాలు ఇందుకు దోహదపడతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గోన్న కె.ఆంజనేయులు, ఈగల్ జిల్లా ఇంచార్జ్, మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగాన్ని అరికట్టడానికి సంబంధిత ప్రభుత్వాలు సంస్థలు చర్యలు తీసుకుంటున్నారని, ఇందుకోసం ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా తమవంతు సహకారం అందించాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, ఈగల్ టీమ్ మెంబర్ ధర్మతేజ, 3 టౌన్ ఎస్ఐ విజయ్ కుమార్, ఎఎస్ఐ రామ్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.సురేఖ దేవి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎన్.సత్యవతి, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

## దూసరపాములో ఫైలేరియా రక్త నమూనాల సేకరణ




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని దూసరపాము గ్రామంలో వైద్య సిబ్బంది గ్రామస్తులకు ఫైలేరియా రక్త నమూనాలు సేకరించారు. రాజవొమ్మంగి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని వైద్యాధికారిసుష్మఆధ్వర్యంలో డాక్టర్ శివారెడ్డి నేతృత్వంలో మంగళ వారంరాత్రి 8.00 గంటల నుండి అర్ధరాత్రి 12 గంటల వరకు ఎన్ బి ఎస్ సర్వే లొ భాగంగా ప్రతీ ఇంటికి వెళ్లి ఫైలేరియా రక్త నమూనాలు సేకరించారు. మొత్తం 9 టీ ములుగా ఏర్పడి 35 మంది ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందితో గ్రామం నలుమూలల నుండి సేకరించుట జరిగిందని వైద్యాధికారి సుష్మ తెలిపారు. సబ్ యూనిట్ ఆఫీసర్ చీడిపల్లి ప్రసాద్ సిహెచ్ఓ పద్మావతి, సోమరాజారెడ్డి ఎంఎల్ హెచ్ పి ఎస్,హెల్త్ అసిస్టెంట్స్, ఏఎన్ఎంలు, ఆశవర్కర్స్, సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీడి శివ,ఎంపీటీసీ నల్లా సత్తిబాబు, పంచాయతీ సెక్రటరీ శిరీష , పంచాయతీ ఇంచార్జ మంతినా ముసలయ్య మరియు గ్రామస్తులు, వార్డు మెంబర్లు, గ్రామ యూత్ అందరూ సహకారంతో ఈ కార్యక్రమం జరుపటం జరిగిందని వైద్యాధికారి మీడియాకు తెలిపారు.

## బయో రీసోర్స్ సెంటర్‌ను సందర్శించిన జిల్లా డిపిఎం భాస్కరరావు




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని ఉర్లాకులపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన బయో రీసోర్చ్ సెంటర్ ను జిల్లా డిపిఎం భాస్కర రావు బుధ వారం సందర్శించి రికార్డులను పరిశీలించారు. బి ఆర్ సి ద్వారా ఇప్పటివరకు రైతులకు అందించిన ఇన్పుట్స్, అవుట్ పుట్స్ మరియు రైతులు వద్ద నుంచి సేకరించిన విత్తనాలు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ యజమాని అప్పలరాజుకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ విస్తరణలో బయో రిసోర్స్ సెంటర్ల పాత్ర అత్యంత కీలకమని దీనిని మరింత ముందుకు తీసుకువెళ్లడంలో కావలసిన సహాయ సహకారాలు జిల్లా నుంచి అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అప్పల రాజు, రామస్వామి, రత్నరాజు, నాగరాజు, రాము పాల్గొన్నారు.

## ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్షిప్ 2025లో లాస్లేట్, మరియు బాల మణికంఠ స్కూల్ పిల్లల ప్రతిభ



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తణుకులో హోరాహోరీగా జరిగిన కరాటే పోటీలో రాజమహేంద్రవరం మరియు ధవలేశ్వరం పిల్లలు స్వర్ణ రజిత మరియు కాంస్య పథకాలతో విజయ పథకం ఎగరవేశారు. దీక్షిత, ప్రణీత, దుర్గ భవాని, మోహన్, మౌర్య, పట్నాయక్, ప్రియాంక, లావణ్య, యశ్వ, సతీష్, అశ్విని, యశ్వంత్,జోన్, ఆసీస్ , అభిరామ్, వికాస్ మరియు శ్రీ లక్ష్మీలత ఈ పోటీలో బ్లాక్ బెల్ట్ గ్రాండ్ ఛాంపియసిప్‌లో వీరోచితంగా పోరాడి మొదటి బహుమతి కైవసం చేసుకున్నశ్రీ లక్ష్మీలత మరియు ద్వితీయ బహుమతి లక్ష్మీ భవాని సాధించింది. ఈ విద్యార్థులందరికీ లాస్లేట్ స్కూల్ డైరెక్టర్ రోబిన్ ఫాదర్ మరియు అన్సన్ ఫాదర్ సిస్టర్ జోజియా మరియు బాల మణికంఠ స్కూల్ ప్రిన్సిపాల్ కే సూర్యనారాయణ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ పి అరుణ్ కుమార్ మరియు పేరెంట్స్ పాల్గొన్నారు.

# మీ పార్శిల్.. ఇక మీ ఇంటి వద్దకే!

– 'డోర్ డెలివరీ' ప్రచార పోస్టర్లను ఆవిష్కరించిన DPTO వై.ఎస్.ఎన్. మూర్తి
-20 నుంచి ఆర్టీసీ డోర్ డెలివరీ




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రజలకు మరింత చేరువయ్యే లక్ష్యంతో ఆర్టీసీ ప్రవేశపెట్టిన 'పార్శిల్ డోర్ డెలివరీ' సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తూర్పుగోదావరి జిల్లా ప్రజా రవాణా అధికారి వై.ఎస్.ఎన్. మూర్తి పిలుపునిచ్చారు. బుధవారం రాజమహేంద్రవరంలో ఈ సేవలకు సంబంధించిన 'డోర్ డెలివరీ ప్రచార మాసోత్సవ' గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యాంశాలను వివరించారు. ఈ నెల డిసెంబర్ 20 నుండి జనవరి 19, 2026 వరకు రాష్ట్రవ్యాప్తంగా డోర్ డెలివరీ మాసోత్సవాలు నిర్వహించబడతాయన్నారు. రాష్ట్రంలోని 84 ప్రధాన నగరాలు మరియు పట్టణాలలో, 10 కిలోమీటర్ల పరిధిలో 50 కేజీల వరకు బరువున్న పార్శిళ్లను నేరుగా ఇంటికే చేరవేస్తారు. దీని వల్ల ప్రయోజనాలు ఇలా ఉన్నాయి అన్నారు. అతి తక్కువ ధరలో, అత్యంత వేగంగా మరియు సురక్షితంగా మీ వస్తువులు మీ చెంతకు చేరుతాయని, ట్రాకింగ్ సదుపాయం, బుక్ చేసిన పార్శిల్ ఎక్కడ ఉందో ఎప్పటికప్పుడు తెలుసుకునేలా ఆన్‌లైన్ ట్రాకింగ్ సౌకర్యం కూడా అందుబాటులో ఉందన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సేవలు లభించే ప్రాంతాలు పేర్లు రాజమహేంద్రవరం, కాకినాడ, తుని, అన్నవరం, కొవ్వూరు, నిడదవోలు, అమలాపురం, రాజోలు, రావులపాలెం, రామచంద్రపురం పట్టణాల్లో ఈ డోర్ డెలివరీ సదుపాయం అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం డిపో మేనేజర్ కె. మాధవ్, అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్. నాగలక్ష్మి మరియు ఇతర ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# ప్రతీ విద్యార్థి ఒక శాస్త్రవేత్త కావాలి

– ఎమ్మెల్యే రాజప్ప

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పాఠశాలల వేదికగా, ప్రతీ విద్యార్థి ఒక శాస్త్రవేత్త కావడానికి అవకాశం ఉందని, ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. బుధవారం పెద్దాపురం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మండల స్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శన ప్రధానోపాధ్యాయులు బి.జె.రవీంద్ర ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, పెద్దాపురం మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, డివైఇఓ ఈరంకి ప్రభాకర శర్మలు పాల్గొని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతటి శాస్త్రవేత్తకైనా తరగతి గదే ల్యాబొరేటరీ అవుతుందని, విద్యార్థుల మెదడుకు పదును పెట్టి ఆలోచించగలిగితే అన్ని రంగాలలోను ఉత్తమ విజయాలు సాధించవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను ఎమ్మెల్యే పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం సిఐ విజయ్‌శంకర్, మండలంలోని పలువురు ప్రధానోపాధ్యాయులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల ఆరాధ్యదైవం ధరమ్ స్వరూప్ నకారా




**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** పెన్షనర్లకు స్వరూప్ నకారా చేసిన విశిష్ట సేవలను పరిగణన లోనికి తీసుకొని ధవళేశ్వరం పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి, అధ్యక్షులు యర్రమోతు ధర్మరాజు మాట్లాడుతూ ప్రభుత్వరంగ, ప్రభుత్వేతర సంస్థల్లో పనిచేయు సిబ్బంది పదవీవిరమణ అనంతరం భరోసా గా ఆనందం గా జీవిస్తున్నామంటే అనాడు నకారా గ చూపిన మార్గమేనని కొనియాడారు, ప్రధాన కార్యదర్శి దువ్వూరి కామేశ్వరశర్మ, కోశాధికారి ఉర్రింకల సత్యనారాయణ, ప్రొఫెసర్ ఐ.వి. సుబ్బారావు, కాట్రగడ్డ వెంకటేశ్వర్లు,వి. సాంబశివ రావు, డిపిజెబి ప్రసాద రావు, నకారా చేసిన సేవలు వివరించారు, అనంతరం డాక్టర్ విన్నకోట పవన్ కుమార్ చే ఆయుర్వేద వైద్యశిభిరం నిర్వహించగా అరవై మంది వైద్య సేవలు వినియోగించుకున్నారు, ఈ కార్యక్రమంలో సభ్యులు తోరం కేశవరావు, కొండా సూర్యనారాయణ, సమర్తకుర్తి సుబ్బారావు, అంజూరి సూర్యారావు, కొంజెర్ల వెంకటరత్నం, శ్రీరాములు, వెంపరాల వెంకటేశ్వర్లు, అరవ సత్యనారాయణ, సమర్తకుర్తి రాంబాబు, బుగ్గా సుబ్రహ్మణ్యం, రంగారావు, కె. ప్రసాద్ ఎర్రగుంట్ల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు,

విచ్చేసిన పెన్షనర్లకు వైద్య సేవలు పొందేవారికి మహమ్మద్ అబ్దుల్లా అల్పాహారం, తేనేటి విందు ఇచ్చారు, డాక్టర్ పవన్ కుమార్ కు ధర్మరాజు పెన్షనర్లు దుశ్శాలువా పండ్లు తో సత్కారం చేశారు.

# పెన్షనర్ల ఆశాజ్యోతి డి.ఎస్.నకారా

– ఘనంగా 'పెన్షనర్స్ డే' వేడుకలు

**కాకినాడ,మేజర్‌న్యూస్ :**కాకినాడ జిల్లా గాంధీనగర్ పార్కులోని అసోసియేషన్ భవనంలో 'పెన్షనర్సడే' వేడుకలుఅత్యంతవైభవంగా నిర్వహించారు.ఏపీరాష్ట్రప్రభుత్వపెన్షనర్లసంఘంఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమానికి సంఘం అధ్యక్షులుఎం.వి.వి.జి.స్వామిఅధ్యక్షత వహించారు.

చారిత్రాత్మక తీర్పు – పెన్షనర్ల గౌరవం..

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ, పెన్షనర్ల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు డి.ఎస్.నకారాను స్మరించుకున్నారు. 1982 డిసెంబరు 17న సుప్రీంకోర్టు వెలువరించిన చారిత్రాత్మక తీర్పు వల్లే నేడు దేశవ్యాప్తంగా లక్షలాది మంది పెన్షనర్లు గౌరవప్రదమైన జీవితాన్ని గడుపుతున్నారని ఆయన కొనియాడారు. అందుకే ఆయనను 'పెన్షనర్ల పితామహుడు'గా భావించి ఈరోజునుపెన్షనర్సడేగా జరుపుకుంటున్నామని తెలిపారు. 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా 'లీలా డెంటల్ సూపర్ స్పెషాలిటీ' వారు స్పాన్సర్ చేసిన 2026 పాకెట్ క్యాలెండర్‌ను డాక్టర్ హరిణి, ఎమ్మెల్సీ రాజశేకర్ సంయుక్తంగా ఆవిష్కరించి సభ్యులకు అందజేశారు. పెన్షనర్ల హక్కుల కోసం డి.ఎస్.నకారా చేసిన పోరాటం మరువలేనిదని, వారి స్ఫూర్తితోనే నేడు




సమాజంలో పెన్షనర్లు ఉన్నతంగా జీవించగలుగుతున్నారని డాక్టర్ హరిణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెఏసి ఛైర్మన్ బూరిగ ఆశీర్వాదం, గౌరవ సలహాదారు ఆచంట రామరాయుడు, గౌరవ అధ్యక్షులు జి.అప్పారావు, జనరల్ సెక్రటరీ కె.బి.జగదీశ్వరరావు, ఉపాధ్యక్షులు పిండిపాల మాధవరావు తదితరులు డి.ఎస్.నకారా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వేడుకల్లో ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షులు పాలపర్తి సుబ్రహ్మణ్యం, రెవెన్యూ, పోలీస్ మరియు వివిధ శాఖల పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సఫాయి కర్మచారి యువతకు రుణావకాశం

– ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** జిల్లాలో సఫాయి కర్మచారి వృత్తిలో ఉన్న నిరుద్యోగ యువతకు ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి పథకంలో సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాలను సబ్సిడీపై మంజూరు చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరుతున్నట్లు మండల అభివృద్ధి అధికారి కె.వి.సూర్యనారాయణ ఒక ప్రకటనలో భాగంగా తెలిపారు. ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి పథకంలో 29-11-2023న ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులముల ఆర్థిక సహకార సంఘం వైస్‌ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ వారి సూచనల మేరకు కాకినాడ జిల్లాకు మంజూరు చేసిన 3వేల లీటర్ల సామర్థ్యం గల సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాల లబ్ధిదారులకు రుణమును చెల్లించుటలో విఫలమయినా, లబ్ధిదారులకు చెందిన సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాములు షరతుల మేరకు తిరిగి మంజూరు చేయబడునని, ఆశక్తి గల అనుభవం మరియు ఈ క్రింది అర్హతలు గల అభ్యర్థులు కాకినాడ పట్టణములో ప్రభుత్వాసుపత్రి ఎదురుగా ఉన్న ప్రగతి భవన్ నందు జిల్లా ఎస్‌సి కార్పొరేషన్ కార్యాలయములో ది.31-12-2025లోపు స్వయంగా గాని, పోస్ట్ ద్వారా గాని ధరఖాస్తు చేసుకొనవచ్చునని ఎంఇఓ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. దీనికి సంబంధించి అర్హతలు 1) ఆశక్తి గల అభ్యర్థులు 5గురు కలసి ఒక గ్రూప్‌గా ఏర్పాడాలి, 2) గ్రూప్‌గా ఏర్పడ్డ సభ్యులు ప్రతీ సభ్యుని యొక్క ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం (ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ఓసి అభ్యర్థులు ఎవరైనను), మరియు నాలుగు ఫోటోలు కలిగి ఉండవలెనని, 3) 5గురు సభ్యులు సఫాయి కర్మచారి సర్టిఫికెట్లు కలిగి ఉండాలని, 4) 5గురు సభ్యులలో ఒకరికి హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, 5) సెప్టిక్ ట్యాంక్ పథకం విలువలో సబ్సిడీ పోనూ మిగిలిన రుణమును ఆరు శాతం వడ్డీతో 72 నెలసరి వాయిదాలలో, ఒకొక్క వాయిదా నెలకు రూ.33,064/- చొప్పున క్రమం తప్పకుండా చెల్లించాలని, మరిన్ని వివరాలకు 6281817023 నెంబరు సంప్రదించాలని ఆయన తెలిపారు.

### సబ్‌జైల్‌ను పరిశీలించిన న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం సబ్‌జైల్‌ను బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఎస్.శ్రీలక్ష్మీ పరిశీలించారు. దీనిలో భాగంగా నిందితుల యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో పాటు అనంతరం వారికి పెట్టే ఆహార పద్దార్థాలు, మంచినీరు, సబ్‌జైల్ పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జైల్ సూపరింటెండెంట్ రమణబాబు, అడ్వొకేట్ ప్రభూజీ,లీగల్ వాలంటీర్ కె.జ్యోతి,జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి సమగ్ర కుటుంబాల సర్వే



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :**పెద్దాపురం మండలంలో గ్రామ సచివాలయాల పరి ధిల పంచాయతీ కార్యద ర్శులు, వీఆర్వోలు, గ్రామ సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్ళి సమగ్ర కుటుంబాల సర్వే నిర్వహిం చడం జరుగుతుందని, ఎంపిడిఓ కె.వి.సూర్య నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న ఈ సర్వే ద్వారా ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు డెలివరి మరింత ఖచ్చితత్వంతో చేయుటకు డేటా సేకరణ చేయడం జరుగు తుందని, కావున మండల పరిధిలోని ప్రజలందరూ సర్వే చేయు చున్న సిబ్బందికి డేటాను అందించి, సహకరించవలసినదిగా ఎంపిడిఓ కోరారు.

# ఈ నెల 20న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అటవీ, సైన్స్ & టెక్నాలజీ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఈ నెల 20న తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు నియోజక వర్గం పెరవలి మండలంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన గోదావరి తీర ప్రాంతాల్లో గ్రామాలకు తాగునీటి సరఫరా కల్పించేందుకు చేపట్టనున్న పనుల శంకుస్థాపన, అధికారిక ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ పెరవలి మండలంలో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు.

తణుకు జాతీయ రహదారి మార్గంలో లే అవుట్‌లో సభ ప్రాంగణం, హెలిప్యాడ్ తదితర ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా అధికారులు వివరించారు. కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. వేదిక వద్ద భద్రతా ఏర్పాట్లు, బారికేడింగ్, వీవీఐపీ, వీఐపీ వాహనాల పార్కింగ్, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుధ్యం, వైద్య శిబిరాలు, అగ్నిమాపక భద్రత చర్యలు తదితర అంశాలను సమగ్రంగా సమీక్షించారు. ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా శాఖాధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, డీఎస్పీ దేవ కుమార్, ఎస్ఈ (ఆర్‌డబ్ల్యూఎస్) బీవీ గిరి, ఎస్ఈ (ఎలక్ట్రికల్) కె. తిలక్ కుమార్, ఎస్ఈ (ఆర్ అండ్ బి) ఎస్‌బీవీ రెడ్డి, ఎస్ఈ (పీఆర్) టి. బాలకృష్ణ, జిల్లా అగ్నిమాపక అధికారి ఎం. మార్టిన్ లూథర్ కింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మారినా... పిఠాపురంలో కబ్జాలు ఆగలేదు

**– 62 సెంట్ల మున్సిపల్ స్థలంలో పేదలకు పాకలు వేస్తాం**
**– పిఠాపురం సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం మారినా... పిఠాపురంలో కబ్జాలు ఆగలేదని సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ ఆరోపించారు. పిఠాపురం శివారున ఉన్న మున్సిపాలిటీకి చెందిన తుక్కుపోగుల స్థలంగా పిలువబడే 62 సెంట్ల స్థలాన్ని కొందరు కబ్జా చేస్తున్నారన్న ఆరోపణలు నేపథ్యంలో... సిపిఐ నాయకులు రామకృష్ణ మరికొందరితో కలిసి బుధవారం అక్కడికి చేరుకుని కట్టడాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏ పార్టీ అధికారంలో ఉన్నా పిఠాపురంలో అక్రమాలు, కబ్జాలు అరికట్టలేకపోతున్నారని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే గా ఉన్న పిఠాపురంలో ఇలాంటి ఘటనలు జరగడం దారుణమన్నారు. గతప్రభుత్వంలో కబ్జా దారులమీద చర్యలు తీసుకోకపోవడంతో వైసిపి నుండి జనసేనలో చేరిన నాయకులకు కబ్జా చేయడం ఆనవాయితీగా మారిందని విమర్శించారు. మున్సిపల్ స్థలాలు కబ్జా అవుతున్నా... అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

మున్సిపల్ స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడి కొత్తగా దరఖాస్తు చేసుకున్న ఇల్లు లేని పేదలకి ఇవ్వాలని, అలా ఇవ్వని పక్షంలో సిపిఐ



పార్టీ పేదలతో పాకలువేయించే బాధ్యత తీసుకుంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి గణపతి, మోర్త నాగేశ్వరరావు, మర్రి పద్మా, మేకల లక్ష్మి, అరుణా తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 19న బిక్కవోలు శ్రీ రామ ఐటిఐలో జాబ్ మేళా

**–నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు**
**– జిల్లా ఉపాధి అధికారి కె. హరీష్ చంద్ర ప్రసాద్**
**–జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.డి.జీ. మురళి**
**–ఐటీఐ ప్రిన్సిపాల్ జి. వి.ఎన్. రెడ్డి**

**బిక్కవోలు, మేజర్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం శ్రీ రమా ఐటిఐ ప్రాంగణంలో ఉపాధి మరియు నైపుణ్యాభివృద్ధి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళా నిర్వహించ నున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె. హరీష్ చంద్ర ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ఈ జాబ్ మేళా డిసెంబర్ 19వ తేదీ (శుక్రవారం) ఉదయం 10:30 గంటలకు శ్రీ రమా ఐటీఐ ప్రాంగణంలో జరగనుందనీ కళాశాల ప్రిన్సిపాల్ జి. వి.ఎన్ రెడ్డి తెలియచేశారు .

ఈ జాబ్ మేళాలో ప్రముఖ టాటా పస్సింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిట్, రాజేంద్ర ఎనర్జీ పవర్ సొల్యూషన్, గూగుల్ పే మరియు ఎల్ ఐ సి అఫ్ ఇండియా సంస్థలలోని పలు ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయనీ వి.డి.జీ మురళి పేర్కొన్నారు. ఐటిఐ,12వ తరగతి, ఐ టీ ఐ, నుండి డిగ్రీ వరకు చదివిన అభ్యర్థులు, అలాగే అనుభవం ఉన్నవారు లేదా ఆసక్తిగలవారు 19 నుండి 30 సంవత్సరాల




వయస్సు కలిగి ఉంటే అర్హులు అన్నారు. ఎంపికైన వారికి తక్షణమే ఉద్యోగ నియామక పత్రాలు అందిస్తామని తెలిపారు. జాబ్ మేళా లో పాల్గొనే ఆసక్తి ఉన్న అభ్యర్థులు ముందుగానే నైపుణ్యం పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలనీ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.డి.జీ. మురళి తెలిపారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు బయో డేటా, ఆధార్ కార్డు, విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు వెంట తీసుకుని రావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9533221189 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలియ చేశారు.

## తీపర్రు ఆలయకమిటీల చైర్మన్లు ప్రమాణ స్వీకారం





**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండలం తీపర్రు గ్రామంలో డిసెంబర్ 17వ తేదీ బుధవారం గ్రామంలోని వివిధ ఆలయాల చైర్మన్లు పాలకమండల సభ్యులు ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. తీపర్రు గ్రామంలోని ఈడుపుగంటి రత్తమ్మ ధర్మ సత్రం సమావేశ మందిరంలో దేవాదాయ శాఖ అధికారులు పాలక మండల సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. శ్రీ ఈడుపుగంటి రత్తమ్మ ధర్మ సత్రం కమిటీ చైర్మన్‌గా బలుసు వెంకట్రావు,శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాలక మండలి చైర్మన్‌గా యన్నమని ఉదయభాస్కరరావు, శ్రీ రాజరాజ నరేంద్ర స్వామి వారి( శివాలయం) దేవస్థానం పాలకమండలి చైర్మన్ డి.ఎం.జె.కె.హరినాథ బాబు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ పాలకమండలిలో ఇతర సభ్యులుగా తీపర్రు గ్రామానికి చెందిన అన్ని సామాజిక వర్గాలకు చెందిన సభ్యులు ఇదే సమావేశంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అతికాల కృష్ణమ్మ, పిప్పర రవికుమార్, సింహాద్రి వీర వెంకట సత్యనారాయణ, కంటిపూడి సూర్యనారాయణ, ప్రత్తిపాటి ప్రసాద్ కుమార్, మొగల్లపు సీతారాం, నందమూరి నారాయణరావు, బోగవల్లి నాగేశ్వరరావు, కరుటూరి వేణుగోపాలకృష్ణ, గ్రంధి శ్రీరామచంద్రరావు, కర్రి ఆంజనేయులు తదితర నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటా..!

**–అబ్దుల్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరం**
**–ఎమ్మెల్యే శిరీష భాస్కర్**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన రాజవొమ్మంగిలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహమ్మద్ అబ్దుల్ కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే మిరియాలశిరీష భాస్కర్ పరామర్శించారు. గ్రామానికి చెందిన కిరాణా వ్యాపారి దావూద్ కుమారుడు అబ్దుల్ రోడ్డు ప్రమాదంలో గాయపడి వైద్యం పొందుతూ ప్రాణాలు విడిచిన సంఘటన పాఠకులకు విదితమే. ఈ మేరకు ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్ టి సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి బుధవారం దావీద్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. భాదిత కుటుంబానికి కూటమి ప్రభుత్వం తరుపున అండగా ఉంటామని ఆమెభరోసా నిచ్చారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, ఏఎంసిడైరెక్టర్ మాణిక్యం, మాజీ సర్పంచ్ సిహెచ్ అప్పారావు, మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

## రబీ పంటకు 15 క్వింటాళ్ల మినుములు పంపిణీ





**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని దూసరపాము గ్రామంలో రైతులకు రబీ పంట నిమిత్తం 15క్వింటాళ్లు మినుములు పంపిణీ చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు రబీ సీజన్ లో రైతులు పంటలు వేసి లబ్ది పొందాలి అనే సూచన మేరకుగ్రామ సర్పంచ్ మరియు ఎంపీటీసీ సమక్షమన ఆసక్తిగల రైతులకు మినుములు పంపిణీ చేశారు. వ్యవసాయ శాఖ నుంచి 90% సబ్సిడీ లో 200 ఎకరాలకి సరిపడా మినుములు రైతుకు సరఫరా చేయడం జరిగిందని ఏవో చక్రధర్ తెలిపారు. దూసరపాము మాదిరిగా ప్రతిగ్రామంలో పశువులని విడిచిపెట్టకుండా కట్టడి చేసి ప్రతి ఎకరంలో ఏదో ఒక పంట వేసుకోవలని, రెండో పంట పండించడం వలన గ్రామానందుగల ప్రజలకు ఉపాధి కలిగి వలసలు తగ్గుతాయని వ్యవసాయ అధికారి చక్రధర్ అన్నారు. దూసరిపాము గ్రామాన్ని ఆదర్శంగా తిసుకోవలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు లు, వీఏఏలు శివ, భరద్వాజ్ పాల్గొన్నారు.

# వీరుళ్ళమ్మ జాతర మహోత్సవ పనులకు శ్రీకారం



– పందిరిరాట మంచి చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**అనపర్తి, మేజర్ న్యూస్ :** అనపర్తి గ్రామదేవత వీరులమ్మ తల్లి జాతర మహోత్సవాల పనులకు శ్రీకారం చుట్టారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా పందిరి రాకమంచి నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే వీరులమ్మ అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్రాంతి మూడు రోజులు అనపర్తి గ్రామదేవత వీరులమ్మ అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమాలు ఎంతో వైభవంగా జరుగుతాయని, సనాతన సంస్కృతిలో గ్రామదేవతలు గ్రామ ఐక్యతకు నిదర్శనమని, గ్రామదేవతల ఉత్సవాలను నిర్వహించడం ద్వారా కులమతాలకు అతీతంగా, ప్రాంతాలకు అతీతంగా అందరూ కలిసి పూజించుకోవడం అందరూ ఐక్యంగా ఉత్సవాలు చేసుకుంటూ అన్నదమ్ముల భావంతో ముందుకు వెళ్లాలని ఐక్యతా భావాన్ని వినిపించాలి అనే ఒక అద్భుతమైన ఆలోచనతో మన పూర్వీకులు ఈ గ్రామ దేవతల సంస్కృతిని మనకు ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు.అనపర్తి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ వీరుళ్ళమ్మ అమ్మవారు చాలా ప్రసిద్ధి చెందిన గ్రామ దేవత అని, ఇక్కడ ముఖ్యంగా ఈ గ్రామంలో వీరుళ్ళమ్మ తల్లి, బాపనమ్మ తల్లి ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతోంది. గత ఎన్నో వందల సంవత్సరాలుగా గ్రామంలో నిర్వహించుకుంటూ సంక్రాంతి మూడు రోజులు పెద్ద ఎత్తున ఇక్కడ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతా ఉందని, ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ వారికి ప్రభుత్వం తరపు నుంచి సహాయ సహకారాలు అందించడం కూడా జరుగుతుంది. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా నిర్వహించడం కోసం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ఇక్కడ రాట మంచిని చేసుకోవడం జరిగిందని అన్నారు.

అందరికీ ఆహ్లాదం కలిగించేలా కార్యక్రమాలు నిర్వహించబడాలని అమ్మవారిని కోరుకుంటూ మూడు రోజులు ఎటువంటి అవాంతరాలు లేకుండా అత్యంత వైభవంగా అమ్మవారి ఉత్సవాలు నిర్వహించుకోవడంలో అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని ఆ వీరుళ్ళమ్మవారిని మనస్ఫూర్తిగా ప్రార్థించుకుంటూ ప్రభుత్వం దగ్గర నుంచి కూడా తగిన సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల, అనపర్తి టౌన్ కూటమి నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రూ. 60 లక్షల నిధులతో చెరువుల అభివృద్ధి పనులు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పిఠాపురం మండలం బి. ప్రత్తిపాడు, ఎఫ్.కె.పాలెం, రాపర్తి గ్రామ పంచాయితీల నందు చెరువు అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. వాటర్ షెడ్ డవలప్మెంట్ స్కీమ్ 2.౦ ద్వారా రూ. 50 లక్షలు, ఎమ్ జీఎన్ఆర్జీఎస్ ఫండ్ రూ.10 లక్షలతో... చెరువు వద్ద గట్టు బలపరచుట, రివిట్మెంట్, పార్క్, వాకింగ్ ట్రాక్, వ్యాయామ పరికరములు, మొక్కలు పెంపకం వంటి అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ పనులను చీఫ్ క్వాలిటీ కంట్రోల్ అధికారి బి. గోపీచంద్, ఎస్ క్యూసియు జెబివి బి. సురేష్, జెక్యూసిఓలు, అసిస్టెంట్ పథక సంచాలకులు, కాకినాడ క్లస్టర్ వసంతమాధవి, ఎం.పి.డి.ఓ కే.స్వప్న, ఎ.పి.ఓ ఏవి బి. నాయుడు, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శు లు, సచివాలయ సిబ్బంది, మరియు బి.ప్రత్తిపాడు, ఎఫ్.కె.పాలెం, రాపర్తి గ్రామ పంచాయితీల సర్పంచ్ లు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** విశ్రాంతి ఉద్యోగుల సంఘం భవనంలో విశ్రాంత ఉద్యోగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఉడతా రామచంద్రరావు మాట్లాడుతూ ధరమ్ స్వరూప్ నఖార అనే విశ్రాంత ఉద్యోగి సుప్రీంకోర్టులో సుదీర్ఘంగా కాలం పాటు పోరాటం చేయగా"పెన్షన్ ఉద్యోగి యొక్క హక్కు"అని సుప్రీంకోర్టు తీర్పును 17 డిసెంబర్ 1982 వెలువరించిందని,ఆ రోజునే విశ్రాంత ఉద్యోగుల దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ విజయం సాధించిన ఘనత నఖారాకే చెందుతుందని ఆయన కొనియాడారు.సీనియర్ సభ్యులు జహీరుద్దీన్,ఆస్మాండ్ తదితరులు నఖార సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ పెన్షనర్స్ సానా వెంకటేశ్వరరావు, వెదురుపాక నారాయణరావు, భూషణమ్మ, సుశీల మొదలగు వారిని సన్మానించారు.

ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి తాతారావు,ఇబ్రహీంఖాన్ జోగిరాజు,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అబ్బుర పరచిన మండల స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయులు ప్రోత్సాహముంటే విద్యార్థులు అద్భుత మైన శక్తులుగా తయారవుతారని , ఇది ఈ రోజు మండల స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో చూపిన సైన్స్ ఎగ్జిబిట్స్ ద్వారా తెలుస్తుందని మండల విద్యాశాఖాధికారి 1 మరియు 2లు వై శివరామకృష్ణయ్య, పి పుల్లయ్య లు తెలిపారు స్థానిక పి ఎం శ్రీ బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ అయోధ్య రామపురం లో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిట్స్ ప్రదర్శన జరిగింది. ఏడు విభిన్న కేటగిరీలో విద్యార్థులు తమ గైడ్ టీచర్లు ప్రోత్సాహం తో చక్కటి ప్రదర్శనలు ఇచ్చి ఆకట్టుకున్నారు. సాయంత్రం బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయిరామ కృష్ణ అధ్యక్షతన జరిగిన సదస్సు లో ఏం యి ఓ లు పాల్గొని విజేతల వివరాలు ప్రకటించారు. కార్యక్రమంలో కాంప్లెక్ సెక్రెటరీ టి శ్యామ్ సుందర్, శ్రీనివాస్ లు వివిధ గైడ్ టీచర్లు పాల్గొన్నారు. దీనికి న్యాయ నిర్ణేతలుగా స్థానిక ప్రభుత్వ కళాశాలకు చెందినవై జగదీశ్వర రావు, కే ప్రదీప్ కుమార్, జి ఆది లక్ష్మీ, పి లక్ష్మీ ప్రసన్న సి హెచ్ విజయ లక్ష్మీ లు వ్యవహరించారు.

మండల స్థాయివిజేతలు వీరే:

1.అగ్రికల్చర్ విభాగంలో జెడ్ పిహెచ్ ఎస్ పెద్దబ్రహ్మదేవం
2 వేస్ట్ మేనేజ్మెంట్లో జెడ్ పి హెచ్ ఎస్ ఉండూరు
3.టెక్నాలజీ విభాగంలో పిఎం శ్రీ బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ అయోధ్య రామపురం
4.ఆరోగ్యం పరిశుభ్రతలో జెడ్ పిహెచ్ఎస్ మాధవపట్నం
5.నీటి సంరక్షణ లో జెడ్ పిగర్ల్స్ హెచ్ ఎస్ సామర్లకోట
6.గణిత రిక్రియేషన్లో పిఎం శ్రీబచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ అయోధ్య రామపురం,7.గ్రీన్ ఎనర్జీలో జెడ్ పిహెచ్ఎస్ ఉండూరు స్కూల్ లకు చెందిన విద్యార్థులు ప్రథమ స్థానాలు పొందారు.

వీరికి ఏంయిఓలు వై.శివరామకృష్ణయ్య పిపుల్లయ్య, సీనియర్ హెచ్ఎంతోటకూర సాయిరామకృష్ణ ల చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అంద చేశారు. వీరు 20 వ తేదీన జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా టీచర్ల విభాగం లో స్థానిక పి ఎం శ్రీ బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ అయోధ్య రామపురంకు చెందిన జియాదిద్య, ఉండూరు హై స్కూల్కి చెంది న వీరభద్ర రాజు,మాధవ పట్నంకి చెందిన ఐ విజయ లక్ష్మీ,ఎస్ విద్య లు ఆయా విభాగాల్లో ప్రథమ స్థానాలు పొందినట్లు ఏంయిఓలు తెలిపారు..

## మండల స్థాయి ఎగ్జిబిషన్లో కానూరు హైస్కూల్కు పతకాలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండల స్థాయిలో డిసెంబర్ 17వ తేదీ బుధవారం నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్లో కానూరు అక్కిన చంద్రయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ కి చెందిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని మూడు థీమ్స్లో జిల్లా స్థాయికి ఎంపిక అవ్వడం జరిగినది. ఈ విద్యార్థిని విద్యార్థులను మరియు సాంకేతిక పరంగా సహకరించి ప్రోత్సహించిన ఉపాధ్యాయులు పద్మలత, రూన్సీ రాణి, దుర్గ, కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ వినయ్, ప్రధానోపాధ్యాయులు నేతల విజయ్ కుమార్ అభినందించారు.

# ఘనంగా పెన్షనర్స్ డే



**అనపర్తి, మేజర్ న్యూస్ :** స్టేట్ గవర్న మెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ అనపర్తి యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం పెన్షనర్స్ భవనంలో పెన్షనర్స్ డే ఘనంగా నిర్వహించారు. కె.సాల్మన్ రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తహశీల్దార్ డి వి ఎస్ అనీల్ కుమార్, ఎంపిడిఓ ఎమ్ రామకృష్ణారెడ్డి, ఎస్ టి వో వి.శ్రీనివాస్, సీనియర్ అకౌంటెంట్ పి.శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షుడు పి వి ఎస్ సూర్యనారాయణ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గత పదమూడు సంవత్సరాలుగా అసోసియేషన్ అభివృద్ధికి, భవన నిర్మాణానికి ఆయన సేవలకు గుర్తింపుగా సభ్యులు శాలువా, పూలమాల, మెమెంటో లతో అతిథులు ఘనంగా సత్కరించారు. సంఘం చేస్తున్న సేవలను అతిథులు కొనియాడారు. తమ అనుభవాలును సమాజసేవకు,ప్రాంతం అభివృద్ధికి వినియోగించాలని తహశీల్దార్, ఎంపిడిఓలు సూచించారు.పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తాము కృషి చేయగలమని ఎస్ టి వో శ్రీనివాసరావు, హామీ ఇచ్చారు.అనంతరం 75సంవత్సరాలు నిండిన ఎనిమిది మందికి అసోసియేషన్ తరపున అతిథులు ఘనంగా సత్కరించారు.కార్యదర్శి గొలుగూరి రామారెడ్డి, ట్రెజరర్ ఎమ్వి సుబ్రహ్మణ్యం, జిల్లా ఉపాధ్యక్షుడు చాగంటి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు ఎమ్.వి.కృష్ణారెడ్డి, ఎస్ విరామా రెడ్డి, అరవై మంది సభ్యులు హాజరయ్యారు.

## పి.ఆర్. ప్రభుత్వ కళాశాల తొలి 'పిహెచ్.డి' విద్యార్థి తాతపూడి వెంకటేశ్వరరావు



**రాజానగరం, మేజర్న్యూస్ :** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం అనుబంధ సంస్థ అయిన కాకినాడ పి.ఆర్. ప్రభుత్వ కళాశాల (అటానమస్) నుండి మొట్టమొదటి పిహెచ్.డి. పట్టాను కుయ్యేరు గ్రామానికి చెందిన తాతపూడి వెంకటేశ్వరరావు అందుకున్నారు. బుధవారం రాజమహేంద్రవరంలో జరిగిన కార్యక్రమంలో విశ్వవిద్యాల యం ఉపకులపతి ఆచార్య ప్రసన్నశ్రీ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును స్వీకరించారు. -పరిశోధన ముఖ్యాంశాలు:కళాశాల జువాలజీ విభాగం నుండి డాక్టర్ ఎన్. శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో వెంకటేశ్వరరావు తన పరిశోధనను పూర్తి చేశారు. "కాకినాడ బేలోని పార్టిక్యులేట్ ఆర్గానిక్ మ్యాటర్ మరియు జూప్లాంక్టాన్ విశ్లేషణ - స్టేబుల్ కార్బన్, నైట్రోజన్ ఐసోటోపిక్ సిగ్నేచర్లు" అనే అంశంపై ఆయన చేసిన అధ్యయనం సముద్ర జీవ ఇంధన వనరుల మార్పిడిని విశ్లేషించింది. మూడు సంవత్సరాల పాటు 11 కేంద్రాల్లో ఈ పరిశోధన సాగింది.హర్షం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు:తన తల్లిదండ్రులు వాడపల్లి, రత్నమ్మల ఆశయం మేరకు కష్టపడి ఈస్థాయికి చేరుకోవడం సంతోషంగా ఉందని వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కె.వి. స్వామి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి. విజయనిర్మల, మార్గదర్శకులు డాక్టర్ ఎన్. శ్రీనివాస్ తదితరులు పాల్గొని వెంకటేశ్వరరావును అభినందించారు.